Circulated in: Hyderabad, Siddipet, Sircilla, Khammam, Karimnagar, Nizamabad, Jangaon, Warangal, Mahaboobnagar, Kurnool, Vijayawada, Rajahmundry, Vizag

## కేసీఆర్ రాసిపెట్టుకో..
# కాంగ్రెస్‌కు 80 సీట్ల కంటే ఒక్క సీటు తగ్గదు

- మేడిగడ్డ మూడేళ్లకే కుంగి పోయింది
- పోడు భూముల సమస్య తీరలేదు
- గిరిజనులను బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదు
- టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి



**యదార్థవాది, నిజామాబాద్, 22 నవంబరు :** సీఎం కేసీఆర్ రాసిపెట్టుకో కాంగ్రెస్ పార్టీకి 80 సీట్ల కంటే ఒక్క సీటు తగ్గదని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం నాడు దర్పల్లిలో రేవంత్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ "డిసెంబర్ 3వ తేదీన లెక్క చూసుకో కేసీఆర్.. 80 కంటే ఒక్కటి తక్కువున్నా ఏ చర్యకైనా సిద్ధం. కేసీఆర్‌కు పదేళ్లు అవకాశం ఇచ్చారు. ఇక్కడ పోడు భూముల సమస్య తీరలేదు. గిరిజనులను బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదు. నిజాం షుగర్ ఫ్యాక్టరీని 100 రోజుల్లో తీరుస్తానని పదేళ్లయినా తెరువలేదు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఇక్కడి రైతులు ఓడించారు. ఈ ప్రాంత రైతుల సమస్యలను బీఆర్ఎస్ నేతలు పట్టించుకోలేదు. బాజిరెడ్డి గోవర్ధన్ ఆర్టీసీ కార్మికులను నిర్లక్ష్యం చేసి వారి హక్కులను కాలరాశారు. అయ్య బక్కోడు.. కొడుకు తిరుగుబోతోడు. ప్రజలను ఆదుకోవాలంటే ఒక్కరూ ముందుకు

మిగతా 5లో

# రేవంత్ సీఎం అవుతాడా? అసలు గెలిస్తేగా!



- ఆయన పెద్ద భూ కబ్జాదారు
- తెలంగాణ ఉద్యమ కాలంలో రేవంత్ ఎక్కడున్నడు?
- ఆంధ్రవాళ్ల చంకలో చేరి తుపాకి రాముడిలా బెదిరించాడు
- రూ. 50 లక్షలతో ఎమ్మెల్యేను కొనేందుకెళ్లి దొరికిన దొంగ
- ఆ కేసులో జైలుకు వెళ్లి చిప్పకూడు తిన్నా సిగ్గురాలే
- సీఎంగా నన్ను గౌరవించకుండా పిండం పెడ్తానంటున్నడు
- ప్రశ్నించే జర్నలిస్టులను తొక్కుతడంట.. ఈ భాష సబబేనా?
- హిందూ-ముస్లింలు నాకు రెండు కళ్లు
- బతికినన్ని రోజులు సెక్యులరిజాన్ని కాపాడతా: కేసీఆర్

**యదార్థవాది, మహబూబ్ నగర్, 22 నవంబరు :** "కొడంగల్‌లో పోటి చేస్తున్న రేవంత్‌రెడ్డి పెద్ద భూ కబ్జాదారు. ఎక్కడబడితే అక్కడ కబ్జా చేశారు. మహబూబ్‌నగర్ జిల్లాలో కూడా చాలా భూములను ఆయన కబ్జా చేశారు. మేమంతా తెలంగాణ ఉద్యమం చేసినప్పుడు ఆయనెక్కడున్నారు? ఆంధ్రావాళ్ల చంకలో చేరి తుపాకి రాముడిలా బెదిరించాడు. తెలంగాణ వచ్చాక రూ. 50 లక్షలతో వచ్చి ఎమ్మెల్యేను కొనేందుకు ప్రయత్నించి దొరికిపోయిన దొంగ. ఆయన చెప్పే అల్తు ఫాల్తు మాటలు నమ్మొద్దు" అని బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ ధ్వజమెత్తారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేది లేదు.. సచ్చేది లేదని.. రేవంత్‌రెడ్డి సీఎం అయ్యేది లేదని పేర్కొన్నారు. కాంగ్రెస్ నేతలంతా తెలంగాణకు పట్టిన చీడ, పీడలని విమర్శించారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి, రైతుబంధు ఎందుకు? వేస్ట్ అని అంటున్నారని.. ఈ కాంగ్రెస్ నేతలకు బుద్ధి ఉందా? అని విమర్శించారు. బుధవారం నారాయణపేట జిల్లాలోని కొడంగల్, మహబూబ్‌నగర్ జిల్లాలోని మహబూబ్‌నగర్, వికారాబాద్ జిల్లా పరిగి, తాండూరు నియోజకవర్గాల్లో అక్కడి బీఆర్ఎస్ అభ్యర్థులకు మద్దతుగా నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభల్లో కేసీఆర్ ప్రసంగించారు.

రైతులకు 24 గంటల కరెంట్ అవసరం లేదని, మూడు గంటలే చాలని రేవంత్ రెడ్డి అంటున్నారని.. మూడు గంటల కరెంట్‌తో యవుసం సాగుతుందా?

మిగతా 3లో

# రైతులను దోచేశారు



**యదార్థవాది, ఖమ్మం, 22 నవంబరు :** రైతులకు రైతుబంధు ఇచ్చి మిగతావి బంధు చేశారన్నారు ఎమ్మెల్యే, బీజేపీ నేత ఈటెల రాజేందర్. బుధవారం ఇల్లందులో జరిగిన బీజేపీ విజయసంకల్ప సభలో ఈటెల పాల్గొని ప్రసంగించారు. సింగరేణి గనులకు పుట్టినిల్లు ఇల్లందు.. బీజేపీ అధికారంలోకి రాగానే సింగరేణి కార్మికులకు ఇన్‌కం ట్యాక్స్ రద్దు చేస్తామన్నారు. తెలంగాణ ప్రజల ఆశీర్వాదం ప్రధాని మోదీకి ఉండాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు రైతుబంధు ఇచ్చి మిగతావి బంధు చేశారన్నారు. ఐకేపీ సెంటర్లలో ధాన్యం కొనడం లేదని, కింటాకు ఐదు నుంచి పది కేజీల తరుగు తీసి రైతులకు నష్టం చేస్తు?న్నారని ఆరోపించారుతాము అధికారంలోకి వచ్చిన వెంటనే కింటా ధాన్యంకు 3100 చెల్లిస్తామని చెప్పారు. మిర్చి రైతులకు ఖమ్మంలో బేడీలు వేసి జైలుకు పంపిన ఘనత కేసీఆర్‌ది అని ధ్వజమెత్తారు. రైతుల కీర్తిని బీజేపీ చాటుతుందన్నారు. రైతులకు ఇచ్చే సబ్సిడీలు అన్ని రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసిందని, కానీ బీజేపీ అలా కాదన్నారు. పేదరికంలో

మిగతా 2లో

# రాష్ట్రాన్ని మింగడమే కాంగ్రెస్ పని

- కాంగ్రెస్ వస్తే ఆరు నెలలకో ముఖ్యమంత్రి
- తొమ్మిదిన్నరేండ్ల అభివృద్ధి మీ కండ్లముందే
- హైదరాబాద్‌లో ఇకపై 24 గంటల తాగునీరు 250 కిలోమీటర్ల మేర మెట్రోను విస్తరిస్తాం
- రూ. 25వేల కోట్లతో ఆధునిక డ్రైనేజీ వ్యవస్థ అదనంగా లక్ష డబుల్ బెడ్‌రూం ఇండ్లు
- జనవరి నుంచి కొత్త రేషన్ కార్డులు, పింఛన్లు
- హైదరాబాద్, ముల్కనూరు, చౌటుప్పల్, కోదాడ రోడ్‌షోలలో మంత్రి కేటీఆర్



**యదార్థవాది, హైదరాబాద్, 22 నవంబరు :** తొమ్మిదిన్నరేండ్లలో అభివృద్ధి, సంక్షేమాన్ని జోడెద్దుల్లా చేసుకొని రాష్ట్రాన్ని ప్రగతిపథంలోకి తీసుకువెళ్లామని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పేర్కొన్నారు. ఈ ప్రగతి ఇలాగే కొనసాగాలన్నా, శాంతిభద్రతలు బాగుండాలన్నా, హైదరాబాద్ విశ్వనగరం కావాలన్నా స్థిరమైన ప్రభుత్వం, బలమైన నాయకత్వంతోనే సాధ్యమని తెలిపారు. మంచి చేసే నాయకుడిని, పనిచేసే ప్రభుత్వాన్ని ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల ప్రేమ ఉంటే వచ్చే టర్మ్‌లో మెట్రోను 250 కిలోమీటర్ల వరకు విస్తరిస్తామని తెలిపారు. శివారు ప్రాంతాల్లో రూ.25 వేల కోట్లతో ఆధునిక డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. నిరంతర విద్యుత్తు మాదిరిగానే 24 గంటలు తాగునీరు సరఫరా చేస్తామని తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం శేరిలింగంపల్లి, రాజేంద్రనగర్ నియోజకవర్గ

మిగతా 2లో

# జగన్ బెయిల్ రద్దుపై సుప్రీంలో విచారణ




**యదార్థవాది, న్యూఢిల్లీ, 22 నవంబరు :** ఏపీ సీఎం జగన్ బెయిల్ రద్దు చేయాలంటూ సుప్రీం కోర్టులో దాఖలైన పిటిషన్‌పై శుక్రవారం విచారణ జరగనుంది. శుక్రవారం జస్టిస్ అభయ్ ఓకా, జస్టిస్ పంకజ్ మిట్టల్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టనుంది. జగన్ బెయిల్ రద్దు చేయాలంటూ సుప్రీంకోర్టులో వైసీపీ రెబల్ ఎంపీ రఘురామ కృష్ణంరాజు పిటిషన్ దాఖలు చేశారు. అక్రమాస్తుల కేసులో గత పదేళ్లుగా జగన్ బెయిల్‌పై ఉన్నారని, ఆయన బెయిల్‌ను రద్దు చేయాలని పిటిషన్‌లో కోరారు. ఈ మేరకు తెలంగాణ హైకోర్టులో ఎంపీ రఘురామ పిటిషన్ దాఖలు చేశారు. సీబీఐ ఇచ్చిన రిప్లై ఆధారంగా జగన్ బెయిల్ రద్దు పిటిషన్‌ను హైకోర్టు తోసిపుచ్చింది. దీంతో హైకోర్టు తీర్పును రఘురామ సుప్రీంలో సవాలు చేశారు.గత విచారణలో ఏపీ సీఎం జగన్ కేసులో విచారణ

మిగతా 4లో

# కేటీఆర్ నీకెంత కండకావరం

- ఉద్యోగాలడిగితే దూషిస్తావా?
- నిరుద్యోగ యువకులారా. బీఆర్ఎస్ ను ఓడించి గుణపాఠం చెప్పండి
- గంగుల-మనిద్దరి ఆస్తులను ప్రజలకు రాసిచ్చేందుకు సిద్ధమా
- మీవి భూకబ్జాల భాగోతం- నాది పోరాటాల చరిత్ర
- కరీంనగర్ బీజేపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యలు



**యదార్థవాది, కరీంనగర్, 22 నవంబరు :** కేటీఆర్‌కు కండ కావరం తలకెక్కింది. నిరుద్యోగులు ఉద్యోగాలెందుకివ్వడం లేదని నిరసన తెలిపితే తప్పు చేశానని చెంపలేసుకోవాల్సిన కేటీఆర్ చెత్త నాకొడుకుల్లారా సన్నాసుల్లారా.. అంటూ బూతులు తిడుతున్నాడు.. ఆయనకు అహంకారం ఎక్కువైంది. తెలంగాణ యువకులారా బీఆర్ఎస్ కు ఓడించి గుణపాఠం చెప్పి యువకుల సత్తా చాటండి" అంటూ

మిగతా 6లో

# అక్బరుద్దీన్ పై కేసు నమోదు



**యదార్థవాది, హైదరాబాద్, 22 నవంబరు :** చాంద్రాయణగుట్ట ఎమ్మెల్యే, ఎంఐఎం నేత అక్బరుద్దీన్ ఒవైసీపై కేసు నమోదైంది. పలు సెక్షన్ల కింద అక్బరుద్దీన్ పై సంతోష్ నగర్‌లోని పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు డీసీపీ రోహిత్ రాజు తెలిపారు. ప్రచార సమయం ముగిసిందని, ప్రచారం ఆపాలని సంతోష్ నగర్ సీఐ ఎమ్మెల్యే అక్బరుద్దీన్ కు మంగళవారం రాత్రి 10 గంటలు దాటిన తరువాత సూచించారు. నిర్ణీణ సమయం ముగిసిన తరువాత లలితా బాగ్‌లో అక్బరుద్దీన్ ఒవైసీ ప్రచారం నిర్వహిస్తుండటంతో ప్రచారం నిలిపివేయాలని పోలీసులు సూచించారు. కానీ సంతోష్ నగర్ సీఐ శివ చంద్రపై అక్బరుద్దీన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మళ్లీ

మిగతా 3లో

# తెలంగాణలో బీఎస్పీ అధికారంలోకి రావాలి

బీఎస్పీ అధినేత్రి మాయావతి



**యదార్థవాది, సూర్యాపేట, 22 నవంబరు :** దేశంలో ఆధిపత్య పార్టీలతో ఒంటరిగా పోటీ చేస్తున్న పార్టీ బీఎస్పీ అని ఆ పార్టీ అధినేత్రి మాయావతి అన్నారు. బుధవారం ఆమె సూర్యాపేటలో ఎన్నికల బహిరంగ సభలో ప్రసంగించారు. జాతీయ పార్టీలైన బీజేపి, కాంగ్రెస్ పార్టీలతో ఒంటరిగా పోరాడుతుంది. తెలంగాణలో బీఎస్పీ అధికారంలోకి రావాలి. కాంగ్రెస్, బీజేపి, బీఆర్ఎస్ అన్నీ దోపిడీ పార్టీలు. బీఎస్పీ అధికారంలోకి

మిగతా 2లో

నిజాయితీగా ప్రజల కోసం పనిచేస్తున్న కాంగ్రెస్‌లో పనిచేయాలనే హస్తం పార్టీలో చేరానన్నారు. విజయశాంతి కూడా కాంగ్రెస్ చేరారని గుర్తు చేశారు. విజన్ కలిగిన టీడీపీ అధినేత చంద్రబాబు దగ్గర గతంలో పనిచేయడం ఆనందంగా ఉంది. అయితే కొన్ని కారణాల వల్ల టీడీపీ నుంచి బయటకు వచ్చానని చెప్పారు. ప్రతి పేదవాడు బాగుపడాలంటే కాంగ్రెస్‌తోనే సాధ్యమన్నారు. బంగారు తెలంగాణ కావాలంటే నియంత పాలకులను ఓడించి కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరారు. అహంకార ప్రభుత్వంలో బానిస బ్రతుకులనుండి బయట పడేందుకు కాంగ్రెస్ రావాలని, ప్రజల భవిష్యత్తును కాపాడడం, దేశాన్ని కాపాడేది కాంగ్రెస్ మాత్రమే అన్నారు. కార్యకర్తగా తనకు ఏ పని అప్పగించినా బాధ్యతగా పనిచేస్తా. ప్రగతి భవన్ కాదిది ప్రజాభవన్ తమ మేనిఫెస్టోలో కాంగ్రెస్ ప్రకటించిందని, ఆ అంశం తనకు బాగా నచ్చిందని దివ్యవాణి తెలిపారు.

## రేవంత్ సీఎం అవుతాడా? అసలు గెలిస్తేగా!

(మొదటి పేజీ తరువాయి భాగం)

అని ప్రశ్నించారు. అదేమంటే.. రైతులు పది హార్స్ పవర్ల మోటార్లు వాడాలంటున్నారని, ఏన్నడైనా రేవంత్ భూమి దున్ని యవుసం చేశారా? అని విమర్శించారు. తాను కాపు బిడ్డనని, యవుసం చేసే రైతునని, వారికి ఏది అవసరమో తనకు తెలుసునని చెప్పారు. రాష్ట్రమంతా 10 హార్స్‌పవర్ల మోటార్లు కావాలంటే సుమారు రూ. 50, 60 వేల కోట్లు కావాలని, అంత డబ్బు ఎవరిస్తారు? కాంగ్రెస్సోళ్ల అయ్యొచ్చి ఇస్తారా? అని ధ్వజమెత్తారు. రేవంత్‌రెడ్డి ఏం మాట్లాడుతున్నారో ప్రజలు ఆలోచించాలని, ఆయన మాటలన్నీ గబ్బు మాటలేనని, ఆయన గుణమేంటో చూడాలని అన్నారు. రూ.50 లక్షలతో ఎమ్మెల్యేను కొనేందుకు వెళ్లి, నోట్ల కట్టలతో దొరికితే రేవంత్ జైల్లో పెట్టారని పేర్కొన్నారు. జైల్లో చిప్పకూడు తిన్నా ఆయనకు సిగ్గురాలేదని, అలా దొరకడాన్ని మెడల్ సాధించినట్లుగా గొప్పగా చెప్పుకొంటూ తిరుగుతూ సత్యహరిశ్చంద్రు డిలా మాట్లాడుతున్నారని విమర్శించారు. ఉస్మానియా విద్యార్థులను రేవంత్ తాగుబోతులని అంటున్నారని, ప్రశ్నించే జర్నలిస్టులను పండబెట్టి తొక్కుతానంటున్నారని... ఆయన భాష, తీరు, వైఖరిని అందరూ గమనించాలన్నారు. సీఎం అనే గౌరవం కూడా లేకుండా నాకు పిండం పెడతానంటున్నారని, ఇలాంటి మాటలు మాట్లాడే రాజకీయ నాయకులా మనకు కావాల్సింది? అని ప్రశ్నించారు. "కొడంగల్ నియోజకవర్గానికి ఏకాణా పనిచేయకుండా అడ్డగోలు వ్యవహారాలు చేసే వ్యక్తి రేవంత్. ఇక్కడ చేసింది చాలక కామారెడ్డిలో నా మీద పోటీకి నిలబడ్డారు. అక్కడ వాళ్లు అంగి ఊడదీసి పంపుతున్నారు. కొడంగల్‌లో మీరు లాగు ఊడబీకాలి" అని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ నేతలు నోట్లకట్టలు, మందు సీసాలతో వస్తున్నారని ఆరోపించారు. అభ్యర్థులను, వారి వెనుక పార్టీల చరిత్రను చూసి ఓటేయాలని కోరారు. పొరపాటున కాంగ్రెస్ వస్తే నష్టపోయేది ప్రజలేనని హెచ్చరించారు.

### పాలమూరులో 14రోజులకోసారి నీళ్లొచ్చేవి

మహబూబ్‌నగర్ జిల్లాకు ఒక ప్రత్యేకమైన చరిత్ర ఉన్నదని, తెలంగాణ ఉద్యమం జరిగిన సమయంలో ఇక్కడ తాను ఎంపీగా పోటీచేసి గెలిచానని, ఆ సందర్భంలోనే తెలంగాణ రాష్ట్రం కూడా సిద్ధించిందని, ఆ గౌరవం, కీర్తి పాలమూరుకు ఎప్పటికీ చరిత్రలో నిలిచిపోతుందని కేసీఆర్ అన్నారు. తాను ఎంపీగా ఉన్నప్పుడు ఇక్కడ తాగునీటి సమస్యపై సిగ్గుపడేవాడినని, 14 రోజులకోసారి నీళ్లు వచ్చేవని, తెలంగాణ వచ్చాక ప్రతీ ఇంటికి కూడా నల్లాలు పెట్టించి.. నిత్యం నీళ్లు అందిస్తున్న ఘనత బీఆర్ఎస్ సర్కార్‌దేనని వివరించారు. మహబూబ్‌నగర్‌లోని ఏకో పార్కుకు తనపేరే పెట్టారని, ఈ పార్కును ఎంతో సుందరంగా అభివృద్ధి చేశారని, ఈరోజు హైదరాబాద్ నుంచి కూడా జనం ఇక్కడకు వచ్చి చూసివెళుతున్నారని చెప్పారు.

### ముస్లింలకు కాంగ్రెస్ ఏం చేసింది?

రాష్ట్రంలో ముస్లిం, మైనారిటీలకు కాంగ్రెస్ పదేళ్ల పాలనలో ఏం చేసింది? పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో వారికి తామేం చేశామో గమనించాలని కేసీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పదేళ్లలో మైనార్టీల సంక్షేమానికి రూ. 2 వేల కోట్లు కూడా ఖర్చుచేయలేదని, అదే బీఆర్ఎస్ పాలనలో రూ. 12 వేల కోట్లు ఖర్చు చేశామని వివరించారు. ఆ పార్టీ హయాంలో కనీసం మైనారిటీలకు రెసిడెన్షియల్ స్కూళ్లు లేవని, తమ హయాంలో రెసిడెన్సియల్ స్కూళ్లే కాదు, జూనియర్, డిగ్రీ కాలేజీలు ఏర్పాటు చేశామన్నారు.

ప్రియాంక రిటర్నింగ్ అధికారులకు సూచించారు. కలెక్టరేట్ నుండి పోస్టల్ బ్యాలెట్ వినియోగానికి ఫెసిలిటేషన్ కేంద్రాలు ఏర్పాటుపై బుధవారం సాయంత్రం రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులతో టెలి కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోలింగ్ విధులు నిర్వహించే సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్లు జారీ చేస్తున్నామన్నారు. పోస్టల్ బ్యాలెట్ వినియోగానికి ఆయా నియోజకవర్గాలలో ఈ నెల 25 నుండి 27వ తేదీ వరకు ఫెసిలిటేషన్ కేంద్రాల్లో పోస్టల్ బ్యాలెట్స్ వేసేందుకు ప్రత్యేకంగా ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. మన జిల్లా నుండి ఇతర జిల్లాలకు 3675, ఇతర జిల్లాల నుండి మన జిల్లాకు 1410 మంది పోస్టల్ బ్యాలెట్లు వచ్చినట్లు చెప్పారు. పోస్టల్ బ్యాలెట్లు వినియోగంలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా పటిష్ఠ ఏర్పాట్లు చేయాలని ఆమె సూచించారు. ఈ సమావేశంలో రిటర్నింగ్ అధికారులు ప్రతీక్జైన్, రాంబాబు, మంగీలాల్, శిరీష, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

### పోలింగ్ ప్రక్రియకు నిర్వహణకు యంత్రాంగం సన్నద్ధంగా వుంది

ఈ నెల 30 న జరగ నున్న పోలింగ్ ప్రక్రియ నిర్వహణకు యంత్రాంగం సిద్ధంగా ఉందని కలెక్టర్ డాక్టర్ ప్రియాంక



తెలిపారు. బుధవారం ఐడీఓసి కార్యాలయంలో సాధారణ పరిశీల కులు కమల్ కిషోర్, గణేష్, హరికిషోర్, వ్యయ పరిశీలకులు అజయ్ సోనేజి, సంజీబక్కుమార్పాల్, పోలీస్ పరిశీలకులు స్వప్న సర్కార్. జయంత్ సింగ్లతో పోలింగ్, లెక్కింపు ప్రక్రియపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంతరాష్ట్ర చెకోపోస్టుల్లో పటిష్ఠ బందోబస్తు కొనసాగించాలని చెప్పారు. నియోజకవర్గాల వారిగా డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలు ఏర్పాటు, స్ట్రాంగు రూము వద్ద పటిష్ఠ బందోబస్తు ఏర్పాట్లుపై చర్చించారు. ప్రత్యేక బలగాలతో పటిష్ఠ బందోబస్తు ఏర్పాట్లు చేయనున్నట్లు చెప్పారు. ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా ప్రతి ఒక్కరూ నిర్భయంగా ఓటుహక్కు వినియోగానికి అన్ని ఏర్పాట్లు చేయనున్నట్లు చెప్పారు. పోలింగ్ కేంద్రాల్లో వీల్చెర్లు ఏర్పాటు బాధ్యతలను కార్యదర్శులకు అప్పగించామన్నారు. ఓటరు స్లిప్పులు పంపిణీతో పాటు ఎన్నికల్లో అక్రమాలు నియంత్రణకు ప్రజలు ఏ విధంగా పిర్యాదు చేయాలో తెలియచేయు సి విజిల్ యాప్ యొక్క కరపత్రాలను పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు.

# నేను లోకల్.. పక్కా లోకల్.. తగ్గేదేలే

### రెడ్యా నాయక్ 50.. రామచంద్రనాయక్ 5000

**యదార్థవాది, డోర్నకల్ నవంబర్ 22 :** డోర్నకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎవరు దొరకనట్టు సూర్యాపేట నుంచి తెచ్చుకున్నారని బారాస ఎమ్మెల్యే అభ్యర్థి రెడ్యానాయక్ ఎద్దేవా చేశారు.బుధవారం చిలుకోయి లపాడు, అందనాలపాడు,మోదుగడ్డ తండా, రావిగూడెం, మన్నె గూడెం, ములకలపల్లి, మల్లైకుంట తండా,జోగ్య తండా,బొద్రాయి తండా, చిలుకోడు,బూరుగుపాడు, దుబ్బతండా, కన్నెగుండ్ల, తోడేళ్లగూడెం గ్రామాల్లో పర్యటించి ప్రసంగించారు. నేను లోకల్.. పక్కా లోకల్.. తగ్గేదేలే అంటూ వ్యాఖ్యానించారు. ప్రజలకు ఆపదొస్తే కూత వీటు దూరంలో తన నివాసానికి రావదానికి రూ.50 వ్యయం అవుతది. కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపిస్తే సూర్యా పేటకు 5000 వ్యయం అవుతుందని అన్నారు.మీ మధ్య ఉండే నేను కావాలో ఎక్కడో ఉండే కాంగ్రెస్ అభ్యర్థి కావాలో ఓటర్లు ఆలోచించుకోవాలని అన్నారు. ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు తీసుకెళుతున్నట్లు తెలిపారు.గ్రామాలు ఒకప్పుడు ఎట్లుండే.. ఇప్పుడు ఎట్లున్నాయి.మారుమూల గ్రామాల్లో సైతం అభివృద్ధి జరిగిందన్నారు. మోదుగడ్డ తండాకు ఆకేరు వాగుపై బ్రిడ్జి నిర్మాణానికి 20 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు.సబ్బండ



వర్గాలకు న్యాయం జరిగే మేనిఫెస్టోను ముఖ్యమంత్రి కెసిఆర్ తీసుకొచ్చారని తెలిపారు.సంక్షేమ,అభివృద్ధిని చూసి ఓట్లు వేయాలని అభ్యర్థించారు.కార్యక్రమంలో జడ్పిటిసి కమల రామనాథం,ఎంపీపీ బాలు నాయక్, మండలాధ్యక్షుడు నున్న రమణ, తుమ్మ వెంకటరెడ్డి, సర్పంచ్ ఆంగ్రోత్ మోహన్, బానోత్ రమేష్, కొండపల్లి రాధిక, తేజవత్ గమ్మి రాజు నాయక్,ఎంపీటీసీ నంద్యాల నాగమణి మధుసూదన్ రావు,ఎంపీటీసీ నీల రమేష్,ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి లచ్చు నాయక్,యూత్ అధ్యక్షుడు అంగోత్ హరీష్,రాయల వెంకటేశ్వరరావు, కాడెం బాబు,రాయల్ నరేష్,కాడెం ప్రశాంత్,కొర్ని సంతోష్,సత్తిరెడ్డి,బిక్షం రెడ్డి,బజ్జూరి ప్రమీల,అజ్మీర భారతి బాలు, లక్ష్మయ్య, పగడాల అంజయ్య, సొసైటీ ఉపాధ్యక్షుడు మన్మథరావు,కో ఆప్షన్ లాల్ మియా,బోయిన రంజిత్ తదితరులున్నారు.

# అక్బరుద్దీన్ పై కేసు నమోదు

(మొదటి పేజీ తరువాయి భాగం)

మిమ్మల్ని పరుగులు పెట్టించాలా, నాలో ఇంకా సత్తా ఉందంటూ వేలెత్తి చూపిస్తూ పోలీసులకు వార్నింగ్ ఇచ్చారు. దాంతో పోలీస్ విధులకు ఆటంకం కలిగించడం, వారిని హెచ్చరించడం లాంటి పలు సెక్షన్ల కింద అక్బరుద్దీన్ పై సంతోష్ నగర్ పోలీసులు కేసు నమోదు చేశారు.అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎంఐఎం నేత అక్బరుద్దీన్ ఒవైసీ లలితాబాగ్‌లో మంగళవారం రాత్రి ప్రచారం చేశారు. అయితే రాత్రి 10 గంటలు దాటిపోయిందని ప్రచారం ఆపాలని సంతోష్ నగర్ సీఐ అక్బరుద్దీన్ కు సూచించారు. పోలీసులు చెప్పిన మాటతో అక్బరుద్దీన్ ఆవేశానికి లోనయ్యారు. నన్నే ఆపుతావా, కత్తులు దిగాయి, బుల్లెట్లు దిగాయని నాలో సత్తా తగ్గింది అనుకుంటున్నావా అంటూ పోలీసులపై మండిపడ్డారు. కనుసైగ చేస్తే చాలు పోలీసులను ఇక్కడి నుంచి పరిగెత్తిస్తామంటూ సంతోష్ నగర్ సీఐకి అక్బరుద్దీన్ వార్నింగ్ ఇచ్చారు. సమయం మించిపోయిందని పోలీసులు వారిస్తున్నా.. తన దగ్గర సైతం వాచీ ఉందని, ఇంకా 5 నిమిషాలు ప్రచారం చేసుకునే టైం ఉందని అక్బరుద్దీన్ అన్నారు. తనను ఆపడం ఎవరివల్ల కాదని, ఈ 5 నిమిషాలు కచ్చితంగా ప్రచారం చేస్తానంటూ సీఐతో వాగ్వాదానికి దిగారు. గతంలో ఉన్న ఆవేశం, సత్తా ఇంకా తనలో ఉందని, మిమ్మల్ని పరుగులు పెట్టించమంటావా అంటూ పోలీసులతో దురుసుగా ప్రవర్తించారు. మంగళవారం రాత్రి పోలీసులతో దురుసుగా ప్రవర్తిస్తూ వారి విధులకు ఆటంకం కలిగించడం, వారిని హెచ్చరించడం లాంటివి చేయడంతో పలు సెక్షన్ల కింద ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీపై సంతోష్ నగర్ పోలీసులు కేసు నమోదు చేశారు.

# తెలంగాణలో శ్రీరామ్ రాజ్యం రావాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం రావాలి

- సిపిఐ అభ్యర్థి సాంబశివరావును అధిక మెజార్టీతో గెలిపించండి....
- కార్లు, సింహాలు మనకొద్దు..
- ధరణి దళితుల భూములను దోచుకుంది : కేంద్ర మాజీ మంత్రి రేణుక చౌదరి

**యదార్థవాది, కొత్తగూడెం టౌన్ – 22, నవంబర్ :** తెలంగాణ లో కాంగ్రెస్ పార్టీ వస్తేనే శ్రీరామ రాజ్యం వస్తుందని, అపుడే బహుముఖ అభివృద్ధి సాధ్యమౌతుందని కేంద్ర మాజీ మంత్రి రేణుక చౌదరి అన్నారు. కేసీఆర్ నియంతృత్వ పాలన ఈ ఎన్నికలతో పో తుందన్నారు. తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అన్నారు. ఉద్యమాన్ని హైజాక్ చేసిన కేసీఆర్ గెద్దె నెక్కి తెలంగాణ ప్రజల ఆకాంక్షలను పతనం చేసి తనకుటుంబం ఆర్థికంగా దోచుకివడానికి ప్రభుత్వాన్ని నడుపుతున్నాడని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 గ్యారంటీలు అన్నివర్గాలు అభివృద్ధి జరిగేందుకు ఉపయోగ పడతాయన్నారు. బుధవారం కొత్తగూడెం లో జరిగిన రోడ్ షోలో మాజీ కేంద్రమంత్రి రేణుకా చౌదరి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణంలోని పలు వార్డుల్లో ఎన్నికల ప్రచారాన్ని విస్తృత ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్, టిడిపి, సిపిఎం, సిపిఐ ఎంఎల్, టీజేఎస్, వైయస్సార్ టిపి, లు బలపరిచిన సిపిఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు కంకి కొడవలి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఆమె కోరారు. పట్టణంలోని పెద్ద బజార్ నందు నిర్వహించిన ప్రచార సభల్లో మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వంలో వల్ల తెలంగాణ ఆకాంక్షలు తీరకపోగా ప్రజలు అష్ట కష్టాలు పడ్డారన్నారని వివరించారు. మిగులు బడ్జెట్ లో వున్నా తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మర్చి కేవలం కమిషన్ల కోసం బూటకపు అభివృద్ధి పేర దోపిడీ చేసారని విమర్శించారు. గత



ఎన్నికల్లో కొత్తగూడెం నియోజకవర్గానికి చెందిన వనమా వెంకటేశ్వరరావు లాంటి బిసి వ్యక్తిని నాయకునిగా నిలబెట్టి కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన అసెంబ్లీకి పంపితే తల్లిలాంటి కాంగ్రెస్ ను దగా చేసి బిఆర్ ఎస్ లోకి వెళ్ళారన్నారు. డబ్బుకు ఆశపడి ఆయన అటు బీసీలను, కాంగ్రెస్ పార్టీని నయవంచన చేసినట్లు ఆరోపించారు. తన స్వార్థ ప్రయోజనాల కోసం టిఆర్ఎస్ చెంతన చేరి ఆస్తులు కూడబెట్టుకున్నాడని విమర్శించారు. ఇదిలా ఉంటే ఆయన కుమారుడు నియోజకవర్గంలోని అనేక దాష్టికాలకు పాల్పడుతూ కుటుంబాలను కూలుస్తూ రాక్షస ఆనందం పొందుతున్నాడని విమర్శించారు. ఇపుడు మళ్ళీ వనమా ప్రజలను దగా చేసేందుకు బిఆర్ ఎస్ పార్టీ నుంచి పోటీచేస్తున్నాడని ప్రజలు ఘోరంగా ఓడించి అతనిపై కసి తీర్చుకోవాలని పిలుపు నిచ్చారు. మరో వ్యక్తి జలగం వెంకట్రావు సింహంలా జూలు విరుచుకుంటూ ప్రజలపై అనేక దండయాత్రలు చేసేందుకు ఇపుడు పోటీలోకి వస్తున్నాడని విమర్శించారు. ఆయన 2014 నుండి 18 వరకు ఎమ్మెల్యే గా వెలగబెట్టి పెదలు, మధ్యతరగతి ప్రజలను కనీసం దగ్గరికి రానివ్వలేదని రేణుక చౌదరి గుర్తు చేసారు. ఇవన్నీ వెంకట్రావు వల్ల అనుభవించిన కొత్తగూడెం ప్రజానీకానికి తెలుసు స్పష్టం చేసారు. సిపిఐ అభ్యర్థి నీతి నిజాయితీకీ మారుపేరైన కూనంనేని సాంబశివరావు నిబద్ధత లీడర్ అన్నారు. నిరంతరం ప్రజల శ్రేయస్సు కొరకు పని చేసే వ్యక్తిగా కూనంనేని కి మీ గుండెల్లో చోటు ఉందని విషయం తెలిసిందే కదా అన్నారు. కూనంనేని గెలిస్తే ఇక్కడ కాంగ్రెస్ పార్టీ గెలిచినట్లే అన్నారు. ఈ కొత్తగూడెం నియోజక వర్గంలో తాను చేసిన అభివృద్ధి ఎంతో ఉందని అన్నారు. పాల్వంచ లోని స్పాంజ్ మూసివేస్తే ప్రత్యేక చొరవ తీసుకొని ఎన్ఎండిసిలోకి కలిపిన ఘనత తనదేనన్నారు రేణుక. కేటీపీఎస్, సింగరేణి లాంటి సంస్థలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనదేనని అన్నారు. కొత్తగూడెంలో ఆగిపోయిన బైపాస్ రోడ్డు నిర్మాణ పనులను కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే తిరిగి ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా పట్టణంలో ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మిస్తామని చెప్పారు. ఈనెల 30న జరగబోవు ఎన్నికల్లో కంకి కొడవలి గుర్తుపై ఓటు వేసి కూనంనేని సాంబశివరావు అధిక మెజార్టీతో గెలిపించి రాబోవు కాంగ్రెస్ ప్రభుత్వానికి బహుమతిగా ఇవ్వాలని నియోజకవర్గం ప్రజలను కోరారు. రేణుక వెంట ఈ రోడ్ షో లో అభ్యర్థి కూనంనేని కూడా పాల్గొన్నారు. విధుల్లో మహిళలు ఎదురొచ్చి పూలు చల్లుతూ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బిక్కసాని నాగేశ్వరరావు, నాగ సీతారాములు, ఆంతోటి పాల్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న, డాక్టర్ శంకర్ నాయక్, సిపిఐ పార్టీ సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాష, ఏఐటియుసి నాయకులు గెద్దాడ నాగేశ్వరరావు, మాజీ ఎంపీపీ సలిగంటి శ్రీనివాసరావు,హామాలి సంఘం నాయకులు శ్రీనివాస్ రెడ్డి, తరాల రాజు, మల్లయ్య, దళిత సంఘాల నాయకులు పూసపాటి శ్రీను, బొంకూరి పరమేష్ మంద హనుమంతు అధిక సంఖ్యలో మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు.



**యదార్థవాది, కుకునూర్ పల్లి 22 నవంబర్:** గజ్వేల్ నియోజకవర్గంలోని కొండపాక కుకునూరు పల్లి మండలాలలోని వివిధ గ్రామాల బీఆర్ఎస్ సర్పంచులు మాజీ సర్పంచ్ నాయ కులు కార్యకర్తలు బుధవారం గజ్వేల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఈటల రాజేందర్ సమక్షంలో బిజెపి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా అంకిరెడ్డి పల్లి గ్రామ సర్పంచ్ బడేకోల్ లావణ్య, మాజీ సర్పంచ్ నర్సింలు మాట్లాడుతూ 2001 తెలంగాణ ఉద్యమం నుండి ఇప్పటివరకు కష్టపడి పని చేసిన కొంతమంది కార్యకర్తలకు నాయకులకు బిఆర్ఎస్ లో సరైన గుర్తింపు లేదు, కొంతమంది పార్టీలో పెత్తందారి పోకడలతో డబ్బున్నోళ్ల మాటలే చెల్లుబాటు అవుతున్నాయని నిజమైన కింది స్థాయి కార్యకర్తలకు నాయకులకు గుర్తింపు కొరవడిందని అన్నారు. ఎన్నో వ్యయ ప్రయాసాలు అనుభవించి వార్డు మెంబర్ నుండి సర్పంచ్ దాకా ఎదిగి మొదటిసారి నేను, రెండో పర్యాయం మా భార్య లావణ్య సర్పంచ్ గా ఎన్నుకోబడ్డాం, గ్రామ పంచాయతీకి సంబంధించి ఖర్చులకు, గ్రామపంచాయతీ ట్రాక్టర్ డీజిల్ కావచ్చు గ్రామపం చాయతీ సిబ్బంది జీతాలు కావచ్చు ఇతర మెయింటెనెన్స్ ఖర్చులకు గాను నెల నెల అప్పులు చేసి నెట్టుకొస్తున్నామని 2018 జీవో ప్రకారం గ్రామ పంచాయతీ నిధులు విడుదల చేయడం లేదని కేవలం సెంట్రల్ గవర్నమెంట్ విడుదల చేసిన నిధులతోనే కాలం గడుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్ని ఇబ్బందులు ఎదుర్కొంటూ కూడా సర్పంచ్ గా పార్టీ కోసం కష్టపడితే ఇపుడు కొంతమంది నాయకుల దగ్గర కనీస విలువ మర్యాదలు లేకుండా పోయాయని కేవలం ధనిక వర్గానికి మాత్రమే పెద్దపీట వేస్తున్నారని నిజమైన ఉద్యమ కారులమైన మాకు అన్యాయమే మిగిలిందని ఈ అన్యాయాలను అరికట్టాలంటే బిజెపి ప్రభుత్వం రావాల్సి ఉందని బీసీ నాయకత్వం ఎదగాల్సిన అవసరం ఉందని అన్నారు. బీఆరెస్ నుండి బీజేపీ లోకి నాతో మొదలైన ఈ చేరికలతో ఇంకా చాలామంది నాయకులు బిజెపిలో చేరడానికి సమాయత్తం అవుతున్నారని అన్నారు. అంకిరెడ్డి పల్లి గ్రామం నుండి బడే కోల్ రమేష్ తాళ్లపల్లి చంద్రయ్య చెన్న సత్తయ్య తాళ్లపల్లి యాదగిరి తాళ్లపల్లి ప్రవీణ్, దొరకునాల మురళి చాకలి మహేష్ తో పాటు కుకునూరు పల్లి మండలం కోనాయిపల్లి గ్రామానికి చెందిన పిట్ల మల్లేశం ఆధ్వర్యంలో 40 మంది యువకులు బీజేపీ పార్టీలో చేరారు.

## అన్నపురెడ్డిపల్లిలో బిఆర్ ఎస్ ప్రచారం



**యదార్థవాది, అన్నపురెడ్డిపల్లి – 22, నవంబర్ :** మండల కేంద్రం అన్నపురెడ్డిపల్లి లో బిఆర్ ఎస్ నేతలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే అభ్యర్థి మచ్చా ను అత్యంత మెజార్టీతో గెలిపించవలసిందిగా కోరారు. ఏవీఎం మిషన్ లో ఓట్లు ఎలా వేయాలో వివరించారు. కార్ గుర్తు కి ఓటేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు.

ఈ ప్రచార కార్యక్రమంలో ఎంపీటీసీ కృష్ణారెడ్డి, జంగల ఉమామహేశ్వరరావు, దోసపాటి రాంబాబు, చల్ల రమేష్, ఇనపనూరు రాంబాబు, పెదగాండ్ల పుల్లారావు , కొండేటి నరసింహారావు, వద్దేపల్లి వెంకటేశ్వర్లు, పానుగంటి రాఘవులు, వ్యాసావరపు వెంకటేశ్వర్లు, తిరునహ తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ ఫింగర్ ప్రింట్స్‌తో నగదు డ్రా

### పోలీసుల అదుపులో ముఠా

**యదార్థవాది, హైదరాబాద్, 22 నవంబర్ :** నకిలీ ఫింగర్ ప్రింట్స్ ద్వారా నగదు డ్రా చేస్తున్న ముఠా ను అరెస్ట్ చేశామని నగర సిసిఎస్ జాయింట్ సీపీ గజరావ్ భూపాల్ అన్నారు. అయన మాట్లాడుతూ మీ సేవ సెంటర్, సబ్ రిజిస్టర్ లో డేటా తీసుకొని మోసం చేస్తుంది ముఠా.

వీరు తీసుకున్న డేటా లో పింగర్ ప్రింట్ తీసుకొని మోసం చేస్తున్నారు. ఆధార్ ఎనేబుల్ సిస్టమ్ లో ఈ ముఠా వెండర్ గా లాగిన్ అయి ఆధార్ ,సబ్ రిజిస్టర్ ఆఫీస్ లో ఉన్న పింగర్ ప్రింట్స్ తీసుకొని నకిలీ ఫింగర్ ప్రింటర్స్ ద్వారా నగదు ను డ్రా చేస్తున్నట్లు గుర్తించాం. దాదాపు ఈ ముఠా 200 నుండి 300 లావాదేవీలు జరిపారు. ఈ ముఠా నాలుగు రోజుల్లోనే 10 లక్షలు ఈ నకిలీ ఫింగర్ ప్రింట్స్ ద్వారా డ్రా చేసినట్లు గుర్తించామని అన్నారు.

అసాధారణ , రూపేష్ ఇద్దరు కలిసి సబ్ రిజిస్టర్ ఆఫీస్ లో డేటా ను పెన్ డ్రావ్ లోకి తీసుకున్నారు. మార్చేంట్ ఐడీ ద్వారా వీళ్ళు లాగిన్ అయి , వీరు రబ్బర్ ఫింగర్ ప్రింట్స్ తయారు చేసి వాటి ద్వారా అమౌంట్ డ్రా చేసినట్లు గుర్తించాం. శీను అనే వ్యక్తి కి మార్చేంట్ ఐడీ ఇప్పించి మోసానికి పాల్పడుతున్నారు. శీను కి జాబ్ ఇప్పిస్తామని చెప్పి, బ్యాంక్ అధికారులు వీడియో కాల్ చేయించారు. దీంతో శీను కి వేరిఫికేషన్ పూర్తి అవ్వగానే మార్చేంట్ ఐడీ ఇచ్చారు. సీను తోపాటు మరి కొంత మందికి కూడా ఇలా మార్చేంట్ ఐడీలు ఇప్పించి, ఇలా మోసాలకు పాల్పడుతున్నారని అన్నారు.

జాయిన అయ్యారు. తిరిగి సొంతగూటికి చేరుకున్న సురభి రమేష్ మాట్లాడుతూ, ఎంతో అభివృద్ధి చేసిన సబితమ్మను వదిలి వెళ్ళటం బాధనిపించి మనసు ఒప్పుకోక తిరిగి సొంత గూటికి చేరటం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ డిప్యూటీ మేయర్ విక్రమ్ రెడ్డి , కార్పొరేటర్ .సిద్దాల లార్డ్స్ బీరప్ప, ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.

# తెలంగాణలో ఎన్నికలకు పటిష్ట భద్రత

## సమస్యాత్మక ప్రాంతాల్లో అదనపు బలగాల తరలింపు

**యదార్థవాది, హైదరాబాద్, 22 నవంబర్:** తెలంగాణలో పోలింగ్ కు సమయం దగ్గర పడుతుండటంతో ఎలక్షన్ కమిషన్ సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టింది. 24గంటల పాటు సీసీటీవీ మానిటరింగ్ తో మూడంచెల భద్రత కల్పిస్తూ ఎక్కడా ఎలాంటి అసాంఘీక ఘటనలు జరగకుండా గట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేస్తోంది. మరో వారం రోజుల్లో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరుగనుంది. దీంతో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పోలీస్ శాఖ సమన్వయంతో అన్ని ఏర్పాట్లు చేస్తోంది ఎలక్షన్ కమిషన్. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు బలగాలను మోహరించేలా చర్యలు చేపడుతోంది. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలకు ఇప్పటికే కేంద్ర బలగాలను తరలించింది. రాష్ట్రవ్యాప్తంగా 35,356 పోలింగ్ కేంద్రాలు ఉండగా వీటిలో 10 వేలకు పైగా సమస్యాత్మకంగా ఉన్నట్లు ప్రకటించింది. అత్యంత సమస్యాత్మక ప్రాంతాల్లో ఐదు అంచెల భద్రత ఏర్పాటు చేయాలని ఉన్నతాధికారులను ఆదేశించింది. రాష్ట్రం వ్యాప్తంగా 33 జిల్లాలు, 119 అసెంబ్లీ సెగ్మెంట్లలో 8జిల్లాల పరిధిలో 600వందలకు పైగా పోలింగ్ కేంద్రాలు మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలుగా ఉన్నట్లు సమాచారం.

మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలైన ములుగు, జయశంకర్ భూపాలపల్లి, కొత్తగూడెం, ఆసిఫాబాద్, రామగుండం, ఆదిలాబాద్, మహబూబాబాద్, నిర్మల్ లాంటి ఏజెన్సీ ప్రాంతాల్లో సెంట్రల్ ఫోర్సెస్ ను ఇప్పటికే తరలించారు.

భద్రాచలం, బెల్లంపల్లి, కొత్తగూడెం, అశ్వారావుపేట, పినపాక, యెల్లెందు, ములుగు, భూపాలపల్లి, మంథని, చెన్నూరు, ఆసిఫాబాద్, సిర్పూర్ నియోజకవర్గాలకు సీఆర్పీఎఫ్, సీఐఎస్ఎఫ్, ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్, ఇండో టిబెటన్ బోర్డర్ బలగాలను రంగంలకి దించారు. తెలంగాణ వ్యాప్తంగా 250కి పైగా చెక్ పోస్టులను ఏర్పాటు చేయగా అంతర్రాష్ట్ర సరిహద్దుల్లో 166 చెక్ పోస్టులను ఏర్పాటు చేసారు.వాహనాలను ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. అలాగే అత్యంత సమస్యాత్మకంతో పాటు మావోయిస్టు ప్రభావిత పోలింగ్ స్టేషన్ల వద్ద క్విక్ రియాక్షన్ టీమ్స్ ను పెద్ద సంఖ్యలో రంగంలోకి దింపనున్నారు. ఫ్లైయింగ్ స్క్వాడ్లను ఆయా ప్రాంతాల్లో మోహరించనున్నారు.

# అంబర్ పేట అభివృద్ధిపై కిషన్‌రెడ్డితో చర్చకు సిద్ధం

**యదార్థవాది, హైదరాబాద్, 22 నవంబర్:** అంబర్పేట్ బీఆర్ఎస్ అభ్యర్థి కాలేరు వెంకటేష్ స్వామి అయ్యప్ప దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలందరికి ఆయురారోగ్యాలతో ప్రసాదించమని కోరుకున్నారు. అనంతరం అక్కడి గురుస్వాములు కాలేరు వెంకటేష్ కి ఆశీర్వచననం చేశారు. అనంతరం ప్రచారంలో భాగంగా అంబర్ పేట డివిజన్ చెన్నారెడ్డి నగర్ ప్రేమ్ నగర్ లో కాలేరు వెంకటేష్ తన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఓటర్లు ఎక్కడకు వెళ్లిన పూల వర్షం కురిపిస్తూ మంగళ హారతులతో బ్రహ్మరథం పడుతున్నారని అభివృద్ధిని చూసి ఓటు వేస్తామని చెప్పారని ఎమ్మెల్యే అభ్యర్థి కాలేరు వెంకటేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబర్పేట్ అభివృద్ధిపై కిషన్ రెడ్డి చర్చకు సిద్ధమా అని ఆయన సవాల్ విసిరారు. కాంగ్రెస్ కు అంబర్పేట్ లో డిపాజిట్ కూడా రాదని అన్నారు.

# కేటీఆర్ నీకెంత కండకావరం

(మొదటి పేజీ తరువాయి భాగం)

బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ పిలుపునిచ్చారు. కేసీఆర్ నీకేమో వంద గదుల ప్రగతి భవన్ కావాలే నిలువ నీడలేని పేదలకు మాత్రం ఇండ్లు ఎందుకు ఇవ్వలే నీ కుటుంబంలోని అందరికీ కొలువులిచ్చినవ్ మరి తెలంగాణలోని నిరుద్యోగులు ఏం పాపం చేశారు ఇంటికొక ఉద్యోగమైనా ఎందుకివ్వలే? కనీసం నిరుద్యోగ భ్రుతి ఇస్తానని ఎందుకివ్వలే? ఇదే విషయంపై ప్రశిస్తూ మీకోసం నేను కొట్లాడితే 74 కేసులు పెట్టి జైలుకు పంపారు? బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులిద్దరిదీ భూకబ్జాల భాగోతం? నాది పోరాటాల చరిత్ర.. ఎటువైపు ఉంటారో ఆలోచించి ఓటేయాలని కోరుతున్నానని అన్నారు.

గంగుల కమలాకర్ మాటలను చూస్తే నాకు నవ్వొస్తుంది. కమలాకర్ కేఏ పాల్ తమ్ముడు. జోకర్ లెక్క మాట్లాడుతున్నడు ఏం మాట్లాడుతున్నడో ఆయనకే అర్థం కావడం లేదు. నేను అవినీతిపరుడినట.. టిక్కెట్ ను రూ.20 కోట్లకు అమ్ముకున్నానట ఆస్తులు సంపాదించానట.. డబ్బు సంచులున్నయట. గంగులకు నేను సవాల్ చేసిన.. నాపేరు మీదు, బినామీ పేరుమీద ఉన్న ఆస్తిపాస్తుల డాక్యుమెంట్లన్నీ తీసుకురా అవన్నీ కరీంనగర్ ప్రజలకు రాసిస్తా?. నీ పేరు, నీ కుటుంబ సభ్యుల, బినామీల పేరిట ఉన్న డాక్యుమెంట్లన్నీ తీసుకొస్తా ప్రజలకు రాసిచ్చేందుకు సిద్దమా అని అన్నారు. కేటీఆర్ కు కండ కావరం తలకెక్కింది. నిరుద్యోగులు ఉద్యోగాలెందుకివ్వడం లేదని నిరసన తెలిపితే తప్పు చేశానని చెంపలేసుకోవాల్సిన కేటీఆర్ చెత్త నాకొడుకుల్లారా సన్నాసుల్లారా.. అంటూ బూతులు తిడుతున్నాడు.. తండ్రీ కొడుకులకు అహంకారం ఎక్కువైంది. తెలంగాణలోని యువకులంతా వాళ్లకు బుద్ది చెప్పాల్సిన సమయం ఆసన్నమైందని అయన అన్నారు.

వడ్డెర కాలని పోచమ్మ గుడి నుండి ప్రారంభమై శ్రీనివాస కాలని హనుమాన్ టెంపుల్, శ్రీనివాస కాలని చర్చి, హయగ్రీవ చారి వాటర్ ట్యాంక్, అంబేద్కర్ నగర్ జనత హాస్పిటల్ వరకు పాద యాత్ర నిర్వహించారు.ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ..ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటైజేషన్ చేస్తూ అదాని అంబానీలకు కట్టబడుతున్నది ఈ బిజెపి. గత 60 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ప్రాజెక్ట్ లు చారిత్రిక కట్టడాలు, ప్రభుత్వ రంగ సంస్థలను, విశ్వ విద్యాలయాలు ఏర్పాటు చేస్తే ఈ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వాటిని అమ్మే స్తున్నాయి, ప్రైవేటు వ్యక్తులకు కట్టబెడుతున్నారు. యూపీఏ 2 ప్రభుత్వం లో నిత్యవసర వస్తువులు పేద ప్రజలకు అందుబాటులో ఉండే ప్రయత్నం చేశారు..యూపీఏ దిగిపోయే సమయంలో గ్యాస్ 414, డీజిల్ 55, పెట్రోల్ 71 రూపాయలకు అందుబాటులో ఉంది.

చరిత్రలోనే ఎప్పుడు లేని విధంగా ప్రతి రోజు పెట్రోల్, డిజిల్, గ్యాస్ ధరలను పెంచి సామాన్య మానవుని నడ్డి విరిచిన ఘనత బిజెపి పార్టీది అని అన్నారు.టి.ఆర్.ఎస్. పార్టీ అధికారంలోకీ వచ్చాక కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన పథకాలు నిర్వీర్యం చేసింది,అమలుకు నోచుకోని హామీలతో ప్రజలను మభ్య పెట్టింది టి.ఆర్.ఎస్. పార్టీ.పోరాడి సాధించుకున్న తెలంగాణాలో పేద



ప్రజలకు ఒరిగింది ఏమి లేదు నిరుద్యోగుల చావులు, రైతుల ఆత్మ హత్యలు, సామాన్య ప్రజల నెత్తిపై అప్పులు తప్ప. కేంద్రంలో మోడీ, రాష్ట్రంలో కెసిఆర్.. అక్కడ మోడీ ఇక్కడ కేడీ.. ఇద్దరు ప్రజలను మోసం చేస్తున్నారు. మాయ మాటలు చెప్పి అధికారం లోకి వచ్చి ప్రజల హామీలను విస్మరించిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను గద్దె దించాలంటే మనం హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెలుపించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమలో డివిజన్ అధ్యక్షుడు వల్లపు రమేష్ టిపిసిసి ఉపాధ్యక్షురాలు బి శోభా రాణి, వరంగల్ వెస్ట్ ఇంచార్జి సంజయ్ జాగీర్దార్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్, మాజీ కార్పొరేటర్లు ఏ.. నాగరాజు, రావుల సదానందం.బొంత సారంగం, ప్రొఫెసర్ పాపిరెడ్డి, సేవాదళ్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



**యదార్థవాది, మెదక్, 22 నవంబర్:** మెదక్ జిల్లా మాసాయిపేట మండలం రామంతపూర్ గ్రామంలోని బైపాస్ రోడ్‌లో వరి ధాన్యాన్ని పెట్టడంతో గుర్తు తెలియని వ్యక్తులు ధాన్యాన్ని ఎత్తుకెళ్లారని కన్నెం నర్సింలు మాట్లడుతూ రామంత పూర్ గ్రామంలో ఉన్నటువంటి నాలుగు ఎకరాల పొలంలో శ్రీరామ్ గోల్డ్ వరి ధాన్యాన్ని 50 క్వింటాళ్లవరకు పంట పండించగా ప్రతిసారి మాదిరిగానే మా గ్రామా సమీపంలో ఉన్నటువంటి రామంతాపూర్ బైపాస్ వద్ద రోడ్డు ప్రక్కన వరి ధాన్యాన్ని ఆరబెట్టి రోజు మాదిరిగానే బుధవారం రాత్రి వరి ధాన్యాన్ని ఒకచోట చేర్చి ఇంటికి వెళ్ళామని తెల్లవారు జామున చూస్తే రాత్రి కుప్పగా చేసినటువంటి వరి ధాన్యం తక్కువగా ఉండడంతో చోరికి గురైనట్లు తెలిసిందన్నరు రాత్రి బవళ్లు కష్టపడి శ్రమించి పండించిన దొంగలు ఎత్తుకుపోతే మాకు రైతుల బతుకు ఏలా అని ఆవేదన వ్యక్తం చేశారు.

# భారత్ కీలక నిర్ణయం..

## కెనడాలో ఈ-వీసా సేవల పునరుద్ధరణ

**యదార్థవాది, న్యూ డిల్లీ, 22 నవంబర్:** కెనడాతో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్న వేళ భారత ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇటీవలే భారత్–కెనడా మధ్య ఏర్పడిన దౌత్య ప్రతిష్టంభనతో కెనడాలో నిలిపివేసిన వీసా సేవలను తాజాగా పునరుద్ధరించింది ఈ మేరకు సంబంధిత వర్గాలు వెల్లడించినట్లు జాతీయ మీడియాలో వరుస కథనాలు వస్తున్నాయి. దాదాపు 2 నెలల తర్వాత కెనడా పౌరులకు నిలిపివేసిన ఈ-వీసా సేవలను బుధవారం నుంచి భారత్




పునరుద్ధరించినట్లు సదరు కథనాలు వెల్లడించాయి.ఖలిస్థాన్ వేర్పాటువాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్య వెనుక భారత్ ప్రమేయం ఉందంటూ కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో తీవ్ర ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. ట్రూడో ఆరోపణలతో రెండు దేశాల మధ్య దౌత్యసంబంధాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఈ ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో కెనడాలో వీసాల జారీ ప్రక్రియను సెప్టెంబర్ 21వ తేదీ నుంచి భారత్ నిలిపివేసిన విషయం తెలిసిందే. అయితే, కెనడా ప్రభుత్వం ఇటీవల చేసిన ఏర్పాట్లు, భద్రతా చర్యలపై సమీక్షించిన అనంతరం ఇంచుమించు నెల రోజుల తర్వాత భారత్ తన నిర్ణయాన్ని మార్చుకుంది. అక్టోబర్ 26వ తేదీ నుంచి ఎంట్రీ వీసా, బిజినెస్ వీసా, మెడికల్ వీసా, కాన్ఫరెన్స్ వీసా సర్వీసులను పునరుద్ధరించింది. ఇప్పుడు తాజాగా ఈ–వీసా సేవలను కూడా పునరుద్ధరించారు.

# ఢిల్లీలో మరింత తీవ్రమైన వాయు కాలుష్యం



**యదార్థవాది, న్యూ డిల్లీ, 22 నవంబర్:** దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం మరింత తీవ్రమైంది. నగరంలో ఎప్పుడూ ఉండే కాలుష్య వాతావరణానికి శీతాకాలంలో కురిసే పొగమంచు తోడైంది. పొగమంచులో దుమ్మధూళి రేణువులు పేరుకుపోయి కాలుష్యం పెరుగుతున్నది. పైగా పంజాబ్ సహా పొరుగు రాష్ట్రాల్లో పంట వ్యర్థాల కాల్చివేతతో వచ్చే పొగలు ఢిల్లీ కాలుష్యాన్ని మరింత తీవ్రం చేస్తున్నాయి.బుధవారం ఉదయం ఢిల్లీలో వాయు కాలుష్య తీవ్రత అత్యంత తీవ్ర స్థాయికి చేరుకున్నదని, సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు తెలిపింది. తీవ్ర కాలుష్యం కారణంగా ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 400 దాటిందని వెల్లడించింది. అశోక్ విహార్ ఏరియాలో 405గా, జహంగీర్‌పురి ఏరియాలో 428గా, మేజర్ ధ్యాన్‌చంద్ నేషనల్ స్టేడియం దగ్గర 404గా, ద్వారకా సెక్టార్ 8 వద్ద 403గా ఏక్యూఐ ఉన్నదని సీపీసీబీ ప్రకటించింది.

# ఉత్తమ్ వర్సెస్ సైదిరెడ్డి

**యదార్థవాది, సూర్యాపేట, 22 నవంబర్:** హుజూర్ నగర్ లో రాజకీయాలు రసవత్తరంగా సాగుతున్నాయి. కాంగ్రెస్ అభ్యర్థి, ఎంపి ఉత్తమ్ కుమార్ రెడ్డి, బీఆర్ఎస్ అభ్యర్థి శానంపూడి సైది రెడ్డి కి మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. ఇద్దరు నేతలు ఈ ఎన్నికలను పతిష్టాత్మకంగా తీసుకున్నారు. తమ ఎన్నికల నిర్వహణ చేసే వ్యక్తిని సైది రెడ్డి కిడ్నాప్ ప్రయత్నం చేశాడని ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. అర్ధరాత్రి హుజుర్ నగర్ పోలీస్ స్టేషన్ ముందు ఆందోళనకు దిగారు. పోలీసులు ఎమ్మెల్యే కు అనుకూలంగా ఉన్నారని ఉత్తమ్ ఆరోపించారు., ఈసీ కి పిర్యాదు చేస్తానని వెల్లడించారు. అయితే, ఉత్తం టమి భయంతోనే.. ఉత్తమ్ కొత్త డ్రామాకు తెర తీస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సైదిరెడ్డి అన్నారు. ఆ సమయములో.. తాను మఠంపల్లి ఎన్నికల ప్రచారంలో ఉన్నా. ప్రతీ ఎన్నికల్లో.. అధికారులను ఈసీ కి పిర్యాదు చేస్తానంటూ భయపెట్టడనీ ఉత్తమ్ కు అలవాటే సైదిరెడ్డి ఆరోపించారు.

# ఆఖరి పోరాటం

**యదార్థవాది, హైదరాబాద్, 22 నవంబరు :** తెలంగాణ ఎన్నికల ప్రచారం చివరి దశకు చేరుకుంది. నవంబర్ 28 సాయంత్రంతో ప్రచారం ముగుస్తుంది. ఇక మిగిలింది కేవలం వారం రోజులు మాత్రమే. ఎన్నికల సమయం దగ్గరికి రావడంతో అన్ని పార్టీలు ఆఖరి పోరాటానికి సిద్ధమయ్యాయి. ఇప్పటికే బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ నాయకులు ప్రచారంలో దూసుకుపోతున్నారు. రేపటితో రాజస్థాన్ పోలింగ్ ముగియనుండంతో జాతీయ పార్టీలైన బీజేపీ, కాంగ్రెస్ అగ్రనేతలు తెలంగాణలో మకాం వేయనున్నారు. దేశంలోని బడా బడా నేతలంతా ఇక్కడికే తరలిరానున్నారు. నవంబర్ 24 నుంచి వరుసగా 5 రోజుల పాటు ప్రచారం మోతమోగించనున్నారు. 24 నుంచి 28 వరకు పలు నియోజకవర్గాల్లో సభలు, రోడ్ షోలు, ర్యాలీలతో హోరెత్తించనున్నారు. దీని కోసం రాష్ట్రంలోని ఆయా పార్టీల నేతలు ఇప్పటికే కార్యాచరణ సిద్ధం చేస్తున్నారు. హామీలు, విమర్శలు ప్రతి విమర్శలతో తెలంగాణ దద్దరిల్లనుంది. అధికార పార్టీ తరుపు నుంచి కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు.. ఇతర నాయకులు ఆల్రెడీ సుడిగాలి పర్యటనలు చేస్తూ బీభత్సంగా ప్రచారం చేస్తున్నారు. అవతలి వైపు కాంగ్రెస్, బీజేపీలు కూడా ఏమీ తక్కువ తినడం లేదు. ఇప్పటికే ప్రధాన మోదీ, రాహుల్ గాంధీతో సహా పెద్ద పెద్ద నేతలంతా రాష్ట్రానికి వచ్చి వెళ్లారు. ఇప్పుడు పోలింగ్‌కు ముందు 5 రోజులు కూడా ఇదే ఫార్ములాను ఫాలో అవుదామని డిసైడ్ అయ్యాయి బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు. అది కూడా ఏదో ఒక్క సభకు రావడం వెళ్ళిపోవడం కాకుండా.. ఒక్కో నేత పదుల సభల్లో పాల్గొననున్నారు. బహిరంగసభలు, రోడ్‌షోలు, ర్యాలీలతో ప్రచారాన్ని ముగించేలా ఏర్పాట్లు చేసుకున్నాయి. ప్రధాని నరేంద్ర మోదీ నవంబర్ 25, 26, 27 తేదీల్లో మూడు రోజులూ తెలంగాణలోనే ఉండనున్నారు. ఇక్కడ తిరుగుతూ పూర్త ఇస్థాయిలో ప్రచారం నిర్వహిస్తారని బీజేపీ నేతలు చెబుతున్నారు. సభలు, ర్యాలీల్లో పాల్గొననున్నారు. 25న కామారెడ్డి, మహేశ్వరం; 26న తూప్రాన్, నిర్మల్‌లలో బహిరంగ సభలున్నాయి. 27న మహబూబాబాద్, కరీంనగర్ బహిరంగ సభలతో పాటు హైదరాబాద్ రోడ్‌షోలో పాల్గొని తన ఎన్నికల ప్రచారాన్ని ముగిస్తారు. అలాగే కేంద్ర హోంమంత్రి అమిత్ షా కూడా 24,26,28 తేదీల్లో తెలంగాణకు రానున్నారు. మరోవైపు బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా కూడా మూడు రోజులు ప్రచారంలో పాల్గొంటారు. ఇక ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, హిమంత్ బిశ్వశర్మ, సావంత్ కూడా రాష్ట్రానికి వస్తున్నారు.కాంగ్రెస్ తరుపు నుంచి రాహుల్ ప్రియాంక నవంబర్ 24 నుంచి 28 వరకు ఇక్కడే ఉండే వరుస సభల్లో పాల్గొననున్నారు. దాదాపు 20 వరకు సభల్లో పాల్గొంటారని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. ప్రియాంక 24, 25, 27 తేదీల్లో పది నియోజకవర్గాలను పర్యటిస్తారు. 24న పాలకుర్తి, హుస్నాబాద్, ధర్మపురి సభల్లో, 25న పాలేరు, ఖమ్మం, వైరా, మధిర, 27న మునుగోడు, దేవరకొండ, గద్వాల ప్రచార సభల్లో ప్రసంగిస్తారు. రాహుల్ 24 నుంచి రాష్ట్రంలోనే ఉండి 28న రాష్ట్రంలో ప్రచారం ముగిస్తారు. కామారెడ్డిలో 26న సభలో పాల్గొంటారు. మూడు, నాలుగు రోజులు వరుస సభలు, ర్యాలీల్లో పాల్గొంటారు.ఇక ఇతర ప్రధాన పార్టీ అయిన సీపీఎం నుంచి ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, పొలిట్‌బ్యూరో సభ్యులు బృందా కారత్, సుభాషిణి అలీ, విజయరాఘవన్ మరికొందరు 25, 26, 27 తేదీల్లో నల్గొండ, ఖమ్మం జిల్లాలతో పాటు హైదరాబాద్ సభల్లో పాల్గొననున్నారు.

# తెలంగాణలో ద్విముఖ పోటీయేనా

**యదార్థవాది, హైదరాబాద్, 22 నవంబరు :** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు జరగడానికి సరిగ్గా వారం రోజుల వ్యవధి ఉంది. ఈ నెల 30న పోలింగ్ జరుగుతుంది. వచ్చే నెల 3న ఫలితాలు వెలువడుతాయి. అంటే మరో పన్నెండు రోజులలో రాష్ట్రంలో కొలువుదీరనున్న తదుపరి సర్కార్ ఎవరిదన్నది తేలిపోతుంది. రాష్ట్రంలో ఎన్నికల బరిలో ఎన్ని పార్టీలు ఉన్నాయి, ఎంత మంది అభ్యర్థులు రంగంలో ఉన్నారు. వారిలో రెబల్స్ ఎందరు? ఫ్రెండ్లీ కాంటెస్ట్ ఏయే పార్టీల మధ్య జరుగుతోంది అన్నవన్నీ పక్కన పెడితే.. ప్రస్తుత ట్రెండ్ చూస్తుంటే మాత్రం తెలంగాణలో జరుగుతన్నది, జరగనున్నది ముఖాముఖీ పోరేనని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు తెలంగాణ ఎన్నికల సమరంలో బీఎస్పీ మినహా మిగిలిన చిన్నా చితకా పార్టీలన్నీ పోటీ నుంచి తప్పుకోవడమో, ప్రధాన పార్టీలకు అనుకూలంగా మారిపోవడమో జరిగిపోయింది. ఇక రాష్ట్రంలో అధికారమే తరువాయి అన్నంతగా బిల్డప్ ఇచ్చిన బీజేపీ ఇంకా ఎన్నికలకు పూర్తిగా సన్నద్ధం కాని పరిస్థితే రాష్ట్రంలో కనిపిస్తోంది. ఆ పార్టీ నుంచి పోటీ చేయడానికి మహామహా సీనియర్లుగా చెప్పుకునే వారే వెనుకంజ వేశారు. కిషన్ రెడ్డి పోటీకి దూరంగా ఉండటమే ఇందుకు ఉదాహరణగా పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. ఆ పార్టీ నుంచి పెద్ద ఎత్తున వలసలు, ఎక్కడికక్కడ పార్టీ శ్రేణులలో కనిపిస్తున్న నిరాశక్తత గమనిస్తే.. తెలంగాణలో ప్రధాన పోటీ అధికార బీఆర్ఎస్, విపక్ష కాంగ్రెస్ మధ్యేననీ, ఒక రకంగా ఈ రెండు పార్టీల మధ్యా ముఖాముఖీ పోరుగా ఈ ఎన్నికలు మారిపోయాయని విశ్లేషిస్తున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈ రెండు పార్టీలూ చేస్తున్న వాగ్దానాలు, ఇస్తున్న హామీలు.. పరిధి మీరినట్లుగా కనిపిస్తున్న విమర్శల బాణాలు ఆ సంగతినే తేటతెల్లం చేస్తున్నాయి. కొద్ది సేపు వాటిని పక్కన పెడితే ఈ సారి ఎన్నికలలో సెంటిమెంట్ కు స్థానం లేకుండా పోయింది. అభివృద్ధి, సంక్షేమం ప్రధాన అజెండాగా మారిపోయాయి.రాష్ట్ర ఆవిర్భావం తువాత జరిగిన రెండు ఎన్నికలలోనూ కూడా అభివృద్ధి, సంక్షేమం పెద్దగా ప్రాధాన్యత లేని అంశాలుగానే ఉండిపోయాయి. తెలంగాణ సెంటిమెంట్ మాత్రమే ఆ రెండు ఎన్నికల ప్రాచరంలోనూ కీలక భూమిక పోషించింది. ఆ రెండు ఎన్నికలలోనూ తెలంగాణ సెంటి మెంట్‌ను పండించడంలో కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ (అప్పుడు టీఆర్ఎస్) విజయం సాధించింది. సెంటిమెంట్ అంతటి ప్రధాన పాత్ర పోషించినా కూడా అ రెండు ఎన్నికలలోనూ బీఆర్ఎస్ (అప్పుడు టీఆర్ఎస్) అత్తెసరు మార్కులతోనే గట్టెక్కి అధికార అందలాన్ని అందుకుంది. ఆ తరువాత ఆపరేషన్ ఆకర్ష్ అంటూ వలసలను, జంప్ జిలానీలను ప్రోత్సహించడం ద్వారా తిరుగులేని బలాన్ని సంపాదించుకుంది అది వేరే సంగతి. అయితే ఈ సారి ఎన్నికలలో తెలంగాణ సెంటిమెంట్ అనేది ఇక ఎంత మాత్రం విజయాన్ని అందించే అస్త్రం కాదు. ఆ పరిస్థితిని టీఆర్ఎస్ పేరును బీఆర్ఎస్ గా మార్చేసి జాతీయ రాజకీయాలపై దృష్టి సారించడం ద్వారా4 స్వయంగా కేసీఆర్ తీసుకువచ్చారు. అయితే ఆయన జాతీయ రాజకీయ ప్రవేశానికి దారులన్నీ మూసుకుపోయిన పరిస్థితుల్లో గత్యంతరం లేక తెలంగాణ సెంటిమెంట్ ను మళ్లీ తెర మీదకు తీసుకు వచ్చే ప్రయత్నం చేశారు. చేస్తున్నారు. కానీ అది పెద్దగా ఫలిస్తున్నట్లు కనిపించడం లేదు. ఆయన పరాయి పాలన, పరాయి రాష్ట్రం అంటూ సభల్లో చెబుతుంటే.. పార్టీ శ్రేణులే మరి బీఆర్ఎస్ గా పార్టీని మార్చి ఇతర రాష్ట్రాలకు వెళ్లినప్పుడు పరాయి రాష్ట్రం మాట గుర్తు రాలేదా అని చర్చించుకుంటున్నాయంటే.. ప్రస్తుత ఎన్నికలలో తెలంగాణ వాదం ఎంత అప్రధానంగా మారిపోయిందో అవగతమౌతోంది. కాంగ్రెస్ ప్రచారంలో ఒక అడుగు ముందుందని చెప్పాల్సి ఉంటుంది. తెలంగాణ తెచ్చిన పార్టీగా రెండు సార్లు అధికారం చేపట్టిన బీఆర్ఎస్ వైఫల్యాలను ఎండగడుతూ, తెలంగాణ ఇచ్చిన పార్టీగా ఒకసారి అధికారం ఇచ్చి చూడండంటూ ప్రజలను కోరుతోంది. అంతర్గత కుమ్ములాటలను అధిగమించి ప్రజారంలో దూసుకువెడుతోంది. రాష్ట్ర ప్రభుత్వ అవినీతి బాగోతా లను జనాలకు వివరిస్తూ, ప్రభుత్వ వ్యతిరేకతను సొమ్ము చేసుకునే ప్రయత్నం చేస్తోంది. మహిళలకు ప్రతి నెలా నగదు బదిలీ, విద్యార్థులకు నగదు ఆసరా, రైతులకు ఆర్థిక సహాయం వంటి ఆరు గ్యారంటీలను కాంగ్రెస్ ప్రకటించింది. ఏ విధంగా చూసినా చేసింది చెప్పుకోవడంలో అధికార బీఆర్ఎస్ తడబడుతుంటే.. విపక్ష కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఏం చేస్తామో చెబుతూ ముందుకు సాగుతోంది. అన్నిటికీ మించి తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబు నాయుడు అరెస్టు విషయంలో బీఆర్ఎస్ స్పందన ఆ పార్టీకి ఒక విధంగా తీరని నష్టం చేసిందనే చెప్పాలి. ఆ తరువాత నాలిక కరుచుకుని నష్టనివారణ చర్యలు చేపట్టినా అప్పటికే ఆలస్యమైపోయింది. కేసీఆర్ ఎన్టీఆర్ భజన చేస్తున్నా.. కేటీఆర్ చంద్రబాబు అరెస్టు దారుణమంటూ చెబుతున్నా జనం నమ్మడం లేదు. అదే సమయంలో చంద్రబాబు అరెస్టును వెంటనే ఖండించడం ద్వారా కాంగ్రెస్ తెలుగుదేశం శ్రేణులనే కాకుండా, సెటిలర్లను కూడా ఆకట్టుకుంది.



**యదార్థవాది, హైదరాబాద్, 22 నవంబరు :** తెలంగాణ ఎన్నికల్లో ప్రశాంత్ కిషోర్ ఎంట్రీ ఇచ్చారా..? కాంగ్రెస్‌కు బ్రేకులు వేసేందుకు కేసీఆర్ రప్పించారా..? ఇప్పుడు ఇదే చర్చ తెలంగాణ పొలిటికల్ సర్కిల్స్‌లో ఆసక్తిగా మారింది. సర్వేలన్నీ కాంగ్రెస్‌కు అనుకూలంగా ఉన్నవేళ కేసీఆర్ అలర్ట్ అయ్యారు. మిగిలిన 9 రోజుల కార్యాచరణపై పీకేతో చర్చించినట్లు సమాచారం. పీకే-కేసీఆర్ మంత్రాంగం ఫలిస్తుందా లేదా అనేదే ఇప్పుడు బిగ్ డిబేట్. తెలంగాణలో ఎన్నికల వేడి పీక్స్‌కు చేరింది. పోటీ మొత్తం అధికార బీఆర్ఎస్ ప్రతిపక్ష కాంగ్రెస్ మధ్యే కొనసాగుతోంది. మరో నాలుగు రాష్ట్రాలు కూడా ఎన్నికల బరిలో ఉన్నప్పటికీ.. అక్కడ తెలంగాణ స్థాయిలో హీట్ కనిపించడం లేదు. కర్నాటకలో స్పష్టమైన మెజార్టీ సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన కాంగ్రెస్.. అదే జోష్‌ను తెలంగాణలో కూడా కొనసాగించాలని భావిస్తోంది. ఈ క్రమంలోనే పట్టు వదలకుండా అన్ని ప్రయత్నాలు అన్ని అస్త్రాలు ప్రయోగిస్తోంది. ఇక బీఆర్ఎస్ కూడా అధికారం నిలబెట్టుకునేందుకు శతవిధాలా కృషి చేస్తోంది. దేశంలో పేరుగాంచిన పొలిటికల్ స్ట్రాటజిస్టులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.పొలిటికల్ స్ట్రాటజిస్టులు కాంగ్రెస్‌కు అనుకూలంగా ట్వీట్లు చేస్తుండటంతో ఆ పార్టీ కార్యకర్తల్లో జోష్ కనిపిస్తోంది. చివరి క్షణం వరకు తగ్గేదేలే అన్నట్లుగా కార్యకర్తలు పనిచేయాలని కంకణం కట్టుకున్నారని కాంగ్రెస్ లీడర్లు చెబుతున్నారు. ఈ క్రమంలోనే ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త గురురాజ్ అంజన్ తన అధికారిక ట్విటర్ ఖాతా ద్వారా ఓ సెన్సేషనల్ ట్వీట్ చేశారు. ప్రముఖ పొలిటికల్ స్ట్రాటజిస్ట్ ప్రశాంత్ కిషోర్ సీఎం కేసీఆర్ మంత్రి కేటీఆర్‌తో నవంబర్ 20వ తేదీన భేటీ అయ్యారని గురురాజ్ ట్వీట్ చేశారు. ఇప్పుడు ఈ వార్త ప్రాధాన్యత సంతరించుకుంది. దాదాపుగా మూడు గంటల పాటు చర్చలు జరిపినట్లు గురురాజ్ ట్వీట్ చేశారు. తెలంగాణలో బీఆర్ఎస్‌కు వ్యతిరేక పవనాలు వీస్తున్నాయంటూ వచ్చిన ఇంటెలిజెన్స్ నివేదికతో అలర్ట్ అయిన సీఎం కేసీఆర్ ప్రశాంత్ కిషోర్‌కు కబురుపెట్టారని గురురాజ్ అంజన్ చెప్పుకొచ్చారు. రానున్న 9 రోజుల కార్యాచరణపై ప్రశాంత్ కిషోర్‌తో సీఎం కేసీఆర్ చర్చించి సలహాలు తీసుకున్నట్లు గురురాజ్ ట్వీట్ చేశారు. అంతేకాదు 2024 లోక్‌సభ ఎన్నికలకు బీజేపీ హైకమాండ్‌తో ప్రశాంత్ కిషోర్ టచ్‌లో ఉన్నట్లు తనవద్ద సమాచారం ఉన్నట్లు గురురాజ్ చెప్పుకొచ్చారు.గతంలో అంటే 2019 లోక్‌సభ ఎన్నికలకు ప్రశాంత్ కిషోర్ బీజేపీ, శివసేన పార్టీలకు వ్యూహకర్తగా పనిచేశారని గుర్తుచేశారు. అయితే ఒకవేళ బీఆర్ఎస్ ఈ ఎన్నికల్లో ఓటమిపాలైతే ప్రశాంత్ కిషోర్ బాధ్యత తీసుకుంటారా అని గురురాజ్ ట్వీట్ ద్వారా ప్రశ్నించారు.

తెలిసిందే. అప్పుడే ఆయన్ను అరెస్ట్ చేశారు. తర్వాత విడుదల కూడా చేశారు. బండారు వ్యాఖ్యలపై మహిళ సంఘాలతో పాటు మహిళా కమిషన్ సైతం మండిపడింది. ఓ మహిళా, అందులోనూ ప్రజాప్రతినిధి అయిన మహిళపై ఇలాంటి కామెంట్స్ చేస్తారా అంటూ ఆయనపై విరుచుకుపడ్డారు. బండారు వ్యాఖ్యలతో రోజా కంటతడి కూడా పెట్టారు. ఇప్పుడు మరోసారి ఆయనపై న్యాయ పోరాటానికి సిద్ధమయ్యారు. మాజీమంత్రి, టీడీపీ నేత బండారుపై మంత్రి రోజా పరువునష్టం దావా వేశారు. నగరి కోర్టులో క్రిమినల్ డిఫమేషన్ పిటిషన్ దాఖలు చేశారు రోజా. మాజీ మంత్రి బండారుతో పాటు మరో ఇద్దరిపై పిటిషన్ వేశారు. నగరి టీడీపీ ఇంచార్జ్ గాలి భానుప్రకాశ్‌తో పాటు ఓ ప్రముఖ టీవీ ఛానెల్‌కు చెందిన వ్యక్తిపైనా పిటిషన్ వేశారు. మంత్రి రోజా పిటిషన్‌ని కోర్టు స్వీకరించింది. రోజా స్టేట్‌మెంట్‌ను నమోదు చేశారుమంత్రి రోజాపై బండారు సత్యనారాయణ అనుచిత వ్యాఖ్యలు చేశారు. తన దగ్గరున్న వీడియోలు బయటపెడితే రోజా, ఆమె భర్త ఆత్మహత్య



చేసుకుంటారని, ఆమె కుటుంబం చిన్నాభిన్నమవుతుందన్నారు. ఈ అనుచిత వ్యాఖ్యలపై మహిళా కమిషన్ సీరియస్ గత నెలలో సీరియస్ అయింది. బండారు సత్యనారాయణను అరెస్టు చేయాలంటూ డీజీపీకి లేఖ రాశారు ఏపీ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ.'బ్లూ', 'గెస్ట్ హౌస్', 'బతుకమ్మ' లాంటి అనుచిత వ్యాఖ్యలు చేయడం టీడీపీను ఇరకాటంలో పడేశాయి. ఓ మహిళా మంత్రితో టీడీపీ నేతలు మాట్లాడే తీరు ఇదేనా అని వైసీపీ నేతలు ప్రశ్నించారు.

# జగన్‌కు కలిసొస్తున్న కాలం

**యదార్థవాది, విజయవాడ, 22 నవంబరు :** రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. సీఎం జగన్ అధికారం నిలబెట్టుకోవటమే లక్ష్యంగా అడుగులు వేస్తున్నారు. అభ్యర్థుల ఎంపిక పైనా కసరత్తు వేగవంతం చేసారు. అటు టీడీపీ, జనసేన పొత్తు ఖాయమైనా బీజేపీ నిర్ణయం కోసం వేచి చూస్తున్నారు. ఇటు వైసీపీ నేతలు జనంలో ఉన్నారు. చంద్రబాబు..పవన్ ఏపీ రాజకీయాలకు విరామం ఇచ్చారా అనే పరిస్థితి కనిపిస్తోంది. ఉమ్మడి మేనిఫెస్టోతో సహా పొత్తుల పైన ఈ రెండు పార్టీలు తీసుకుంటున్న నిర్ణయాలు జగన్ కు కలిసొచ్చేలా కనిపిస్తున్నాయి. ప్రజల్లోకి వైసీపీ నేతలు: వై ఏపీ నీడ్స్ జగన్ పేరుతో వైసీపీ శ్రేణులు జనం మధ్యలో ఉన్నారు. సామాజిక బస్సు యాత్ర పేరుతో నియోజకవర్గాలు తిరుగుతున్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు కేసుల్లో చిక్కుకొని సోమవారం రోజున బెయిల్ పొందారు. అటు జనసేనాని పవన్ తెలంగాణలో బీజేపీతో..ఏపీలో టీడీపీతో పొత్తుతో అంతు చిక్కని రాజకీయంతో ముందుకు వెళ్తున్నారు. చంద్రబాబు అరెస్ట్ తరువాత టీడీపీ కార్యక్రమాలు ఏపీలో దాదాపు లేవనే చెప్పాలి.జనసేనాని మూడు నియోజకవర్గాల్లో చేసిన వారాహి యాత్ర తరువాత ముందుకు కదల్లేదు. తెలంగాణలో బీజేపీతో కలిసి పోటీ చేస్తున్న పవన్ అక్కడ ఎన్నికలు..సినిమాలతో, ఏపీ రాజకీయాలతో ప్రత్యక్ష సంబంధాలకు గ్యాప్ ఇచ్చారు. ఈ రెండు పార్టీల్లోని పరిస్థితులు వైసీపీ అనుకూలంగా మలచుకొనే ప్రయత్నం చేస్తోంది. ఈ రెండు పార్టీల నియోజకవర్గాల సమీక్షా సమావేశాల్లో సీట్ల కుమ్ములాటలు కనిపిస్తున్నాయి. ఎన్నికల వేళ ఇవి మరింతగా పెరిగే అవకాశం ఉంది. ఇక..ఈ రెండు పార్టీలు 11 అంశాలతో మేనిఫెస్టోకు రూపకల్పన చేసాయి. టీడీపీ గత మహానాడు వేదికగా ప్రకటించిన సూపర్ సిక్స్ మినీ మేనిఫెస్టోను కొనసాగించి..తుది మేనిఫెస్టోలో చేర్చాలని నిర్ణయించారు. టీడీపీ ప్రకటించిన ఈ సంక్షేమ మేనిఫెస్టో కు ఎక్కడా ఆదరణ కనిపించ లేదు. సంక్షేమమే ఏపీతో సహా తెలంగాణతో పాటుగా ఎన్నికలు జరుగుతున్న రాష్ట్రాల్లో ప్రధాన అజెండాగా మారుతోంది. ఏపీలో తన సంక్షేమమే తనను గెలిపిస్తుందనేది జగన్ నమ్మకం. ఈ విషయంలో జగన్ పథకాలు అమలు చేస్తున్న సీఎంగా పైచేయి సాధించారు. ప్రతిపక్షాల విశ్వసనీయత కూడా ఇక్కడ ప్రశ్నార్థకం చేసారు. ఇక, జనసేన ప్రకటించిన మేనిఫెస్టో అంశాలు ఏ మేర ప్రజలను ప్రభావితం చేస్తాయనేది స్పష్టత రావాల్సి ఉంది. ఏపీలో బీజేపీ తమతో కలిసి వచ్చేలా చేసేందుకే తెలంగాణలో బీజేపీకి పవన్ మద్దతిస్తున్నారని జనసేన నేతలు చెబుతున్నారు. అయితే, అక్కడ టీడీపీ పోటీలో లేదు. టీడీపీ ఓట్లు జనసేన ద్వారా తమ కూటమికి మళ్లించేలా పవన్ సమర్థంగా పని చేస్తారని బీజేపీ నమ్మకం పెట్టుకుంది. కానీ, టీడీపీ మద్దతు దారుల ఓట్లు తెలంగాణలో కాంగ్రెస్ వైపు మళ్లుతున్నట్లు పెద్ద ఎత్తున ప్రచారం సాగుతోంది. ఇదే అదే జరిగితే, ఏపీలో పవన్ ఆశిస్తున్నట్లుగా బీజేపీ కలిసి రావటం సందేహమే. అప్పుడు ఏపీలో బీజేపీ వ్యూహం కీలకంగా మారనుంది. మరో వైపు జగన్ వచ్చే మూడు నెలల కాలంలో సంక్షేమ పథకాల అమలుకు షెడ్యూల్ ఖరారు చేసారు. ఎన్నికల వేళ ఈ పథకాల అమలు గేమ్ ఛేంజర్ కానుంది. చంద్రబాబు, పవన్ వేచి చూసే ధోరణి..డైలమా ఇప్పుడు జగన్ కు కలిసి వస్తోంది.

# బీ ఫాం కోసం కోట్ల రూపాయిలు

**యదార్థవాది, హైదరాబాద్, 22 నవంబరు :** తెలంగాణ ఎన్నికలు సమీపిస్తున్నాయి. మరో తొమ్మిదిరోజులు మాత్రమే పోలింగ్ కు గడువు ఉంది. నామినేషన్ల ప్రక్రియ పూర్తయింది. ఈ నెల 28వ తేదీతో ప్రచారం ముగియనుంది. అనేక పార్టీలు తెలంగాణలో పోటీ పడుతున్నాయి. అధికారంలో ఉన్న బీఆర్ఎస్, ప్రతిపక్ష కాంగ్రెస్, బీజేపీలు తమ అభ్యర్థులను ప్రకటించాయి. బీఎస్పీ కూడా నియోజకవర్గాల్లో తమ అభ్యర్థులను ప్రకటించుకుని ప్రచారంలో ముందుకు వెళుతుంది. అయితే ఆల్ ఇండియా ఫార్వార్డ్ బ్లాక్ అభ్యర్థులు కూడా కొందరు పోటీలో నిలుచున్నారు. ఈ పార్టీ ఇక్కడ లేకపోయినా పశ్చిమ బెంగాల్ లో కొంత ఈ పార్టీ కనపడుతుంది. సుభాష్ చంద్రబోస్ 1939లో ఏర్పాటు చేసిన ఈ ఫార్వార్డ్ బ్లాక్ అప్పట్లో దేశ స్వాతంత్ర్యం కోసం ఏర్పాటు చేసిన పార్టీ. సుభాష్ చంద్రబోస్ అనగానే గుర్తొచ్చేది స్వాతంత్ర్య సమరంలో పోరాడిన యోధుడు. అలాంటి బోస్ ఈ పార్టీని స్థాపించారు. ప్రస్తుతం ఈ పార్టీకి చైర్‌పర్సన్ గా నరేన్ ఛటర్జీ, కార్యదర్శి గా దేవరాజన్ లు ఉన్నారు. ఈ పార్టీ గుర్తు పులి తో పాటు కంకి కొడవలి ఉంటుంది. జాతీయ పార్టీ కాంగ్రెస్ నుంచి చీలిన పార్టీగా దీనిని ప్రజలు ఉత్తర భారతంలో గుర్తిస్తారు. ఉత్తర భారతదేశంలో కొన్ని పార్టీలతో పొత్తు కుదుర్చుకుని ఆలిండియా ఫార్వార్డ్ బ్లాక్ అనేక చోట్ల పోటీ చేస్తుంది. అయితే గెలిచింది మాత్రం తక్కువేనని చెప్పాలి.తెలంగాణ ఎన్నికల్లో స్వతంత్ర అభ్య ర్థులతో పాటు ఇతర పార్టీల అభ్యర్థులు కూడా గెలుస్తారు. గత ఎన్నికల్లో స్వతంత్ర, అభ్యర్థులతో పాటు బీఎస్పీ గుర్తు మీద పోట చేసి గెలిచిన వాళ్లు కూడా ఉన్నారు. ప్రజలు పార్టీని కాకుండా వ్యక్తిగతంగా బలంగా ఉన్న నేతలు స్వతంత్ర అభ్యర్థులుగా బరిలోకి దిగుతారు. తాము ఉన్న పార్టీలో టిక్కెట్ దక్కకపోవడంతో నియో జకవర్గం నుంచి పోటీ చేయాలని, మరో ఐదేళ్ల వెయిట్ చేయలేక పోటీకి సై అంటారు. తెలంగాణలో ఇలా ఇతర ఉత్తర భారతీయ పార్టీల నుంచి పోటీ చేసి గెలుపొందిన వారు ఉండటంతో ఈ టిక్కెట్లకు కూడా డిమాండ్ పెరిగింది. ఉదాహరణకు కొత్తగూడెం నియోజక వర్గంలో బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే జలగం వెంకట్రావుకు టిక్కెట్ దక్కకపోవడంతో ఆయన ఫార్వార్డ్ బ్లాక్ బీఫారం తెచ్చుకున్నారు. అక్కడ కాంగ్రెస్ సీపీఐకి కేటాయించింది. దీంతో జలగం వెంకట్రావు కోట్లు ఖర్చు చేసి బీఫారం తెచ్చుకున్నారని సీపీఐ నేత నారాయణ ఆరోపించారు. తాను దేవరాజ్ తో మాట్లాడనని, అయినా పార్టీ నిధుల కోసం బీఫారాలు ఇవ్వాల్సి వచ్చిందని ఆయన అన్నారని నారాయణ తెలపడంతో ఒక్క బీఫారం ఇంత ఖర్చవుతుందా? అన్నది ప్రపం చానికి ఈ తెలంగాణ ఎన్నికల్లో అనేక చోట్ల ఫార్వార్డ్ బ్లాక్ బీఫారాలు ఇచ్చి కోట్ల రూపాయల నిధులను జమ చేసుకుందని కామ్రేడ్ నారాయణ ఆరోపించారు.

# ఆగివున్న లారీని ఢీకొన్న కారు

## ఇద్దరు మృతి




**యదార్థవాది, విజయవాడ, 22 నవంబరు :** ఎన్ టి ఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం రోడ్డు ప్రమాదం జరిగింది. ఆగి ఉన్న లారీని వెనక నుంచి వచ్చిన కారు ఢీ కొట్టింది. ఘటనలో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. కేతనకొండ గ్రామంలో తెల్లవారుజామున ఈ ప్రమాదం జరిగింది. ఢీ కొట్టిన సమయం లో కారులో 8 మంది ప్రయాణిస్తున్నట్లు సమాచారం. అందులో ఇద్దరు చనిపోగా, మిగిలిన వారికి తీవ్ర గాయాలు అయ్యాయి.

# ధర్మల్ ప్లాంట్‌కు బొగ్గు కొరత

**యదార్థవాది, విజయవాడ, 22 నవంబరు :** రాష్ట్రంలో థర్మల్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల పరిస్థితి దినదినగండంగా మారింది. ప్లాంట్లకు ఒక్క రోజు బొగ్గు ఆగినా అందులో విద్యుత్ ఉత్పత్తి నిలిచిపోయే ప్రమాదం ఉండగా, రాష్ట్రంలో ప్రస్తుతం అదే పరిస్థితి నెలకొంది. కనీసం 15 రోజులకు 10,73,835 మెట్రిక్ టన్ను (ఎం.టి)ల బొగ్గు నిల్వలు ఉండాలి. అయితే, అవసరమైనదాంట్లో 9శాతం బొగ్గు మాత్రమే జెన్‌కో ప్లాంట్‌లో ప్రస్తుతం ఉంది. దీనిని సెంట్రల్ ఎలక్ట్రిసిటి అథారిటీ (సిఇఎ) సైతం ధ్రువీకరించింది. రాష్ట్రంలో జెన్‌కో ఆధ్వర్యంలో మూడు థర్మల్ ప్లాంట్లు నడుస్తున్నాయి. ఇవి నడవాలంటే రోజుకు 71,100 ఎం.టిల బొగ్గు అవసరం. ప్రస్తుతం మూడు ప్లాంట్లలో రెండింటిలో ఒకటిన్నర రోజుకు సరిపడా నిల్వలు మాత్రమే ఉన్నాయి. రైల్వే శాఖ నుంచి ఎంవి రమణారెడ్డి రాయలసీమ థర్మల్ పవర్ ప్లాంట్ (ఎంవిఆర్‌ఆర్‌టిపిపి), విజయవాడలోని నార్ల తాతారావు థర్మల్ పవర్ ప్లాంట్(ఎన్‌టిటిపిఎస్)కు తక్కువ బొగ్గు సరఫరా జరుగుతుందని సిఇఎ పేర్కొంది. రైలుమార్గం ద్వారా జరిగే ఈ సరఫరాలో ఏ మాత్రం ఆటంకం ఏర్పడినా కరెంట్ కోతలతో అంధకారం నెలకొనే ప్రమాదం ఉంది. రైల్వే కూడా సాధారణ రైళ్లకు ఎక్కువగా క్లియరెన్స్ ఇచ్చి గూడ్స్ వాహనాలను ఆపుతోంది. ఇటీవల విజయనగరం జిల్లాలో జరిగిన రైలు ప్రమాదం వల్ల కృష్ణపట్నం ప్లాంట్‌కు ఒడిషాలోని మహానది గని నుంచి రావాల్సిన బొగ్గు రెండు రోజులు ఆలస్యంగా వచ్చింది. దీంతో సింగరేణి నుంచి తెప్పించి జెన్‌కో అధికారులు సర్దుబాటు చేశారు. ప్లాంట్లకు బొగ్గులో కూడా నాణ్యత లేదనే ఆరోపణలు ఉన్నాయి. బొగ్గులో మట్టి ఎక్కువగా ఉండటంతో



అనుకున్నంత ఉత్పత్తి జరగడం లేదు. నిబంధనల ప్రకారం ప్లాంట్ లోడ్ ఫాక్టర్(పిఎల్ఎఫ్) 85శాతం ఉండాలి. అయితే ఎపి జెన్‌కో మూడు ప్లాంట్లు కలిపి 59శాతం మాత్రమే ఉంది. ఎన్‌టిటిపిఎస్ 73శాతం, రాయలసీమ థర్మల్ ప్లాంట్ 71శాతంతో ఉండగా, కృష్ణపట్నం ప్లాంట్ కేవలం 40శాతం మాత్రమే ఉంది. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రస్తుతం 223 మిలియన్ యూనిట్లు(ఎంయు) విద్యుత్ డిమాండ్ ఉంది. డిస్కంలకు అవసరమైన విద్యుత్ జెన్‌కో నుంచి 91(ఎంయు), కేంద్ర విద్యుత్ ఉత్పత్తి సంస్థల నుంచి 40(ఎంయు), హిందుజా నుంచి 17ఎంయు, సోలార్ విద్యుత్ 30ఎంయుల వరకు విద్యుత్ వస్తుంది. మిగిలిన కొరతను డిస్కంలు పవర్ ఎక్స్చేంజ్ మార్కెట్ నుంచి రూ.9ల వరకు కొనుగోలు చేస్తున్నాయి. ఎన్‌టిటిపిఎస్ ప్లాంట్‌లో ఉత్పత్తి రోజుకు 28,500 మిలియన్ టన్ను(ఎం.టి)లు బొగ్గు అవసరం. ప్రస్తుతం అక్కడ 520,81 ఎంటిల బొగ్గు మాత్రమే ఉంది. ఎంవిఆర్‌ఆర్‌టిపిపి రోజుకు 21వేల ఎంటిల బొగ్గు కావాల్సి ఉండగా ప్రస్తుతం అక్కడ 30,337 ఎంటిలు మాత్రమే ఉంది. నెల్లూరులోని కృష్ణపట్నం ప్లాంట్‌కు రోజుకు 19,000ఎంటిల బొగ్గు కావాల్సి ఉండగా, అక్కడ 170560 ఎంటిల నిల్వ ఉంది. రెండో దశ కింద ప్రారంభించిన మూడో యూనిట్‌కు సరిపడ బొగ్గు లేకపోవడంతో రెండు రోజుల క్రితం అక్కడ ఉత్పత్తి నిలిచింది. శనివారమే బొగ్గు వ్యాగన్లు రావడంతో 170560ఎంటిలకు నిల్వ చేరుకుంది. సాంకేతిక కారణంతో ఆ యూనిట్ ఆదివారం కూడా పనిచేయలేదు. ఈ ప్లాంటును కొంత విదేశీ బొగ్గుతో నడపాల్సి ఉండగా, అది అందుబాటులో లేకపోవడంతో స్వదేశీ బొగ్గుతోనే విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నట్లు చెబుతున్నారు.రాష్ట్రాల జెన్‌కో ప్లాంట్లకు సరిపడ బొగ్గును కోల్ ఇండియా సరఫరా చేయడం లేదు. మరోవైపు ఎపి జెన్‌కో యాజమాన్యం వైఫల్యం కూడా కనిపిస్తోంది. రాష్ట్ర జెన్‌కోలకు సరిపడ అందించలేని కోల్ ఇండియా నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్(ఎన్‌టిపిసి)లకు, ప్రైవేట్ ఉత్పత్తి ప్లాంట్లకు అందిస్తుంది. నిబంధనల ప్రకారం 15 రోజులకు సరిపడ బొగ్గు నిల్వలను ప్లాంట్లు సమకూర్చుకోవాలి. ఎన్‌టిపిసి ప్లాంట్లు 15 రోజులకు సరిపడ బొగ్గులో 57శాతం ఉంచుకుంటూ రాష్ట్ర జెన్‌కో ప్లాంట్లలకు మాత్రం తక్కువ స్థాయిలో సరఫరా చేస్తోంది. ప్లాంట్లకు అవసరమైన బొగ్గును జెన్‌కో రైల్ మార్గం ద్వారా తెప్పించుకుంటుంది. రాష్ట్రంలో ఉన్న ప్లాంట్లకు అవసరమైన బొగ్గును జెన్‌కో మహనది బొగ్గు గనుల నుంచి రావాల్సి ఉంది. అయితే మహనదికి బకాయిలు ఉండడంతో అవసరమైన బొగ్గు రావడం లేదు. కేవలం రోజు వారి చెల్లింపులు ద్వారా మాత్రమే బొగ్గును జెన్‌కో తెచ్చుకుంటోంది.



**యదార్థవాది, కమాన్ పూర్, 22 నవంబరు :** మంథని ఎమ్మెల్యేగా శ్రీధర్ బాబును అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని కమాన్ పూర్ మండలం గుండారం గ్రామపంచాయతీ పరిధిలోని రాజాపూర్ యువకులు పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం సుమారు 50 మంది యువకులు కమాన్ పూర్ సింగల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కరరావు గుండారం సర్పంచ్ ఆకుల ఓదెలు నాయకులు సయ్యద్ అన్వర్ మాజి కో ఆప్షన్ సభ్యుడు అబ్దుల్ రఫీక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక పనులను ప్రజలకు వివరిస్తామని కాంగ్రెస్ గెలుపే ధ్యేయంగా పంచేసామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పిడుగు నరసయ్య నాయకులు జంగిల్ కనకయ్య అడబాల మల్లయ్య గోస్కుల కుమార్ ఇజ్జగిరి సదయ్య పిడుగు అర్జున్ సాజన్ అవునూరి బాలు రంగం కనకయ్య స్వామి తదితరులు పాల్గొన్నారు.

# బహుజన రాజ్యం సాధించుకుందాం

## బీఎస్పీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్ల నారాయణ రెడ్డి



**యదార్థవాది, కమాన్ పూర్, 22 నవంబరు :** మంథని నియోజకవర్గంలో రామగిరి మండలం సెంటనరీ కాలనీ మరియు కల్వచర్ల మరియు బేగంపేట్ విలేజ్ గ్రామాలలో ఎన్నికల ప్రచారంలో భాగంగా పర్యటించి ఓటు వేసి గెలిపించాలని చల్ల నారాయణ రెడ్డి కోరారు. నారాయణ రెడ్డి మాట్లాడుతూ బీఎస్పీ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నాయకత్వంలో బహుజన రాజ్యాన్ని సాధించుకుందాం. ప్రవీణ్ కుమార్ గురుకుల పాఠశాలను అభివృద్ధి చేసి ప్రతీ ఒక్క పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించారు. కానీ విద్యార్థులకు ఉపాధి కల్పించలేక పోయానని, ప్రవీణ్ కుమార్ ప్రత్యక్ష రాజకీయాలు వస్తే ప్రతి ఒక్క విద్యార్థి, విద్యార్థులకు ఉద్యోగ కల్పనా కోసం బీఎస్పీ పార్టీ అధికారంలోకి రావాలి ప్రవీణ్ కుమార్ సీఎం కావాలి అన్నారు. వారి మార్గదర్శకంలో, వారి అడుగులో అడుగులు వేస్తూ, అభివృద్ధి దిశగా మంథని నియోజకవర్గంలో బహుజన జెండా ఎగరవేస్తామని అన్నారు. ఇన్ని ఏండ్లు ఓటు వేశారు కానీ ఏ ఒక్క నాయకుడు మిమ్మల్ని దగ్గరకు తీయలేదు, నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయలేదు అని ఆరోపించారు. నన్ను ఒక్కసారి గెలిపించండి.మీ ఇంట్లో బిడ్డగా లెక్క మిమ్మల్ని కడుపులో పెట్టుకొని చూసుకుంటా అని అన్నారు. ఎన్నికల ప్రచారంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గాలా ప్రీమియర్ గాంధీ టాక్స్




**యదార్థవాది,గోవా 22 నవంబర్:** ప్రముఖ నటులు విజయ్ సేతుపతి అదితి రావ్ హైదరీ, అరవింద్ స్వామి మరియు సిద్దార్థలు పాల్గొన్న గాంధీ టాక్స్‌లో 54వ అంతర్జాతీయ చలనచిత్రోత్సవం అఫ్ ఇండియా ప్రముఖంగా మారింది. జాదవ్ గోవాలో నిర్మాతలు షరీక్ పటేల్ రాజేష్ కేజ్రీవాల్‌తో కలిసి విజయ్ సేతుపతి మీడియాతో సంభాషించారు.

గాంధీ టాక్స్' IFFIలో ప్రదర్శించబడిన మొదటి నిశ్శబ్ద చిత్రం. ఇది క్లాసిక్ సైలెంట్ సినిమాల వ్యామోహాన్ని పునఃసృష్టి చేయడమే లక్ష్యంగా పెట్టుకుంది. ఈ చిత్రం కరెన్సీ నోట్లపై గాంధీకి మధ్య ఉన్న ద్వంద్వత్వాన్ని మరియు ప్రతి ఒక్కరూ గ్రహించాలని కోరుకునే గాంధీ ఆశయాలను బయటకు తెస్తుంది. విజయ్ అదితి అరవింద్ సిద్దార్థల సమిష్టి నటీనటులు ముందుకు వెళ్లాలనే నమ్మకాన్ని ఇచ్చారు.సౌండ్‌ట్రాక్‌కి ఏ ఆర్ రెహమాన్ ఉండటం చాలా గొప్ప విషయం అని నిర్మాత అన్నారు. మొదట్లో కథానాయకుడు నోట్లపై గాంధీకి ప్రతిస్పందిస్తాడు కాని తరువాత అతను తన హృదయంలో గాంధీకి ప్రతిస్పందించడం ప్రారంభిస్తాడు (గాంధీ ఒప్పందాలు). ఇది సినిమా అన్వేషించే ద్వంద్వత్వం." ఉందాలి. నటుడిగా విజయం గురించి మాట్లాడుతూ, "కళా రూపం మమ్మల్ని ఆశీర్వదిస్తుందని మరియు ప్రేక్షకులను మెప్పించాలని నేను ఆశిస్తున్నాను. ఏ సినిమా అయినా సక్సెస్, ఫెయిల్యూర్ అనే ప్రమాదం ఎప్పుడూ ఉంటుందన్నారు.

# శ్రీలీల కిస్సులో మునిగిన నితిన్



లవర్ బాయ్ నితిన్ హీరోగా నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'ఎక్స్ ట్రా ఆర్డినరీ మ్యాన్' మ్యూజికల్ ప్రమోషన్స్ ఫుల్ స్వింగ్ లో జరుగుతున్నాయి. లవర్ బాయ్ నితిన్ హీరోగా నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'ఎక్స్ ట్రా ఆర్డినరీ మ్యాన్' మ్యూజికల్ ప్రమోషన్స్ ఫుల్ స్వింగ్ లో జరుగుతున్నాయి. వక్కంతం వంశీ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో నితిన్ సరసన యంగ్ సెన్సేషన్ శ్రీ లీల హీరోయిన్ గా నటిస్తోంది. సీనియర్ హీరో రాజశేఖర్ కీలక పాత్ర పోషిస్తున్నారు. ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా సాగుతోంది. రీసెంట్ గానే ఈ మూవీ నుంచి 'బ్రష్ వేసుకో' అనే సాంగ్ రిలీజ్ చేసిన విషయం తెలిసిందే. హారీష్ జయరాజ్ కంపోజ్ చేసిన ఈ పాటని సంజిత్ హెగ్డే ఆలపించారు. ఆడియన్స్ నుంచి ఈ పాటకి సూపర్ రెస్పాన్స్ వచ్చింది. ఇక తాజాగా ఎక్స్ ట్రా ఆర్డినరీ మ్యాన్ నుంచి ఓ మాస్ నంబర్ రిలీజ్ కి రెడీ అవుతోంది. ప్రస్తుతం మూవీ టీం జానీ మాస్టర్ కొరియోగ్రఫీలో నితిన్, శ్రీలీలపై ఓ మాస్ సాంగ్ ని చిత్రీకరిస్తున్నారు.

శంషాబాద్ లో వేసిన ఓ భారీ సెట్ లో సుమారు 300 మందికి పైగా డాన్సర్లు ఈ పాటలో పాల్గొంటున్నట్లు తెలిసింది. తాజాగా ఈ మాస్ సాంగ్ కి సంబంధించిన ఓ పిక్ నెట్టింట దర్శనమిచ్చింది. ఇందులో శశ్రీలీల నితిన్ బుగ్గపై ముద్దు పెడుతూ కనిపించింది. వెనకాలే డాన్సర్స్ అందరూ గుంపుగా ఉన్నారు. ఈ పిక్ తో సాంగ్ ఎంత మాస్ గా ఉంటుందో చెప్పకనే చెప్పారు మేకర్స్. నితిన్, శ్రీలీల ఇద్దరూ మంచి డాన్సర్స్ కావడంతో జానీ మాస్టర్ ఎక్కడ కాంప్రమైజ్ అవ్వకుండా ఈ సాంగ్లో అదిరిపోయే స్టెప్స్ క్రియేట్ చేసినట్లు తెలుస్తోంది. ఇక త్వరలోనే ఈ మాస్ నంబర్ ని రిలీజ్ చేయాలని మేకర్స్ భావిస్తున్నారు. ఈ పాట చిత్రీకరణతో సినిమా షూటింగ్ మొత్తం పూర్తవుతుంది. మరోవైపు ఈ చిత్ర పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా శరవేగంగా జరుగుతున్నాయి. క్యారెక్టర్ బేస్డ్ స్టోరీ తో రూపొందిన ఈ మూవీలో నితిన్ మునుపెన్నడూ కనిపించని సరికొత్త లుక్ లో ఆడియన్స్ ని అలరించబోతున్నాడు. ఆదిత్య మూవీస్ అండ్ రుచిరా ఎంటర్టైన్మెంట్ సహకారంతో శ్రేష్ట్ మూవీస్ బ్యానర్ పై నితిన్ తండ్రి సుధాకర్ రెడ్డి, నిఖితారెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. మొదట క్రిస్మస్ కానుకగా సినిమాని విడుదల చేద్దాం అనుకున్నారు. కానీ ఆ సమయానికి ప్రభాస్ 'సలార్' రిలీజ్ ఉండడంతో మేకర్స్ వెనక్కి తగ్గి డిసెంబర్ 8న ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు.

# తండ్రి 16 ఏళ్ల కల నిజం చేసిన రామ్ చరణ్..!



గ్లోబల్ స్టార్ గా మారి మెగా బ్రాండ్ ని రెట్టింపు చేసిన రామ్ చరణ్ తాజాగా మరోసారి తన తండ్రి మెగాస్టార్ ని గర్వపడేలా చేశాడు. గ్లోబల్ స్టార్ గా మారి మెగా బ్రాండ్ ని రెట్టింపు చేసిన రామ్ చరణ్ తాజాగా మరోసారి తన తండ్రి మెగాస్టార్ ని గర్వపడేలా చేశాడు. తాజాగా మూవీకి సంబంధించిన రామ్ చరణ్ కటౌట్ ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్ లో ప్రదర్శించబడింది. ఈ అరుదైన ఘనతతో మరోసారి చరణ్ తండ్రికి తగ్గ తనయుడు అనిపించుకున్నాడు. మెగాస్టార్ వారసుడిగా ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చిన రామ్ చరణ్ పలు విజయవంతమైన సినిమాలతో తన తండ్రి స్టార్ డమ్ కి నిజమైన వారసుడయ్యాడు.

ఇక తాజాగా తన కోరికను నెరవేర్చినందుకు కొడుకు పట్ల చిరు ఎంతో గర్విస్తున్నారు. సినిమాలో అల్లూరి సీతారామరాజు పాత్రలో రామ్ చరణ్ తన నటనతో ప్రేక్షకుల్ని ఆకట్టుకుని అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న విషయం తెలిసిందే. ఇక ఇప్పుడు తన తండ్రి 16ఏళ్ల కలను నిజం చేశాడు చరణ్. 2007లో తెలుగు చిత్ర పరిశ్రమ 75 ఏళ్ల వేడుకయిన వజ్రోత్సవం వేదికపై చిరంజీవి ప్రసంగిస్తూ భావోద్వేగానికి లోనయ్యారు. ' నేను గోవా ఫిలిం ఫెస్టివల్ కి వెళ్ళినప్పుడు అక్కడ తెలుగు నటీ నటులు అయిన ఎస్వీఆర్, ఎన్టీఆర్, ఏఎన్నార్ ల ఫోటోలు చూడలేదని, తెలుగు కళాకారులకు తగిన గౌరవం లభించడం లేదని' చిరంజీవి వ్యాఖ్యానించారు. కట్ చేస్తే, మళ్లీ ఇన్నేళ్ల తర్వాత గోవా ఫిలిం ఫెస్టివల్లో తెలుగు హీరో ఫోటో కనిపించింది. అది కూడా మెగాస్టార్ వారసుడైన రామ్ చరణ్ ఫోటో కనిపించడం విశేషం. %శాశ్రీంశీ =ఘుం% - యానిమాల్.. సైలెన్స్ తో భయపెట్టే క్యారెక్టర్! ఈ సంవత్సరం 54వ అంతర్జాతీయ చలనచిత్రంలో %===% నుండి అల్లూరి సీతారామరాజు గెటప్ లో రామ్ చరణ్ ఉన్న ఫోటో కనిపించింది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియా మాధ్యమాల్లో వైరల్ గా మారాయి. గోవా ఫిలిం ఫెస్టివల్ ఎంట్రీ గేటు వద్ద రామ్ చరణ్ మరియు అనుష్క ఫోటోలు కనిపించాయి. దీంతో మెగా ఫ్యాన్స్ రామ్ చరణ్ ఫోటో ని చూసి ఎంతో ఆనందించారు. ఆ ఫోటోని సోషల్ మీడియాలో షేర్ చేస్తూ 'తండ్రి కలం నిజం చేసిన కొడుకు' అని కామెంట్స్ చేస్తున్నారు. కాగా 53వ ఫిలిం ఫెస్టివల్ లో గత ఏడాది 'ఇండియన్ ఫిలిం పర్సనాలిటీ ఆఫ్ ది ఇయర్' అవార్డును మెగాస్టార్ చిరంజీవి అందుకున్న విషయం తెలిసిందే. ఇక ఈ ఏడాది ఫిలిం ఫెస్టివల్ లో తెలుగు నుంచి ఎవరికి అవార్డు వరిస్తుందో చూడాలి.

# ఫ్రాకులో శ్రీలీల సంథింగ్



టాలీవుడ్ లక్కీ ఛామ్ గా వెలిగిపోతోంది శ్రీలీల. ఎనర్జిటిక్ డ్యాన్సులు, అద్భుత పెర్ఫామెన్సెస్.. దీనికి తోడు తెలుగమ్మాయి కావడంతో వరుసగా అవకాశాలు వెల్లువెత్తుతున్నాయి. టాలీవుడ్ లక్కీ ఛామ్ గా వెలిగిపోతోంది శ్రీలీల. ఎనర్జిటిక్ డ్యాన్సులు, అద్భుత పెర్ఫామెన్సెస్.. దీనికి తోడు తెలుగమ్మాయి కావడంతో వరుసగా అవకాశాలు వెల్లువెత్తుతున్నాయి. తక్కువ కాలంలో ఎక్కువ ఫేం సంపాదించిన భామల్లో శ్రీలీల పేరు చేరింది. శ్రీలీలకు సోషల్ మీడియాల్లోను భారీ ఫాలోయింగ్ ఉంది. ఇన్ స్టా వేదికగా నిరంతరం వేడెక్కించే ఫోటోషూట్లను షేర్ చేస్తున్న ఈ బ్యూటీ ఇప్పుడు మరో హాట్ ఫోటోషూట్ ని షేర్ చేసింది. ఒక సింపుల్ ఫ్రాకులో ఎంతో అందంగా కనిపిస్తోంది. ప్రస్తుతం ఈ ఫోటోషూట్ అంతర్జాలంలో వైరల్ గా మారుతోంది.

కెరీర్ పరంగా చూస్తే.. శ్రీలీల బ్యాక్ టు బ్యాక్ చిత్రాల్లో నటిస్తున్న సంగతి తెలిసిందే. బ్లాక్ బస్టర్ భగవంత్ కేసరిలో బాలయ్య బాబుతో పాటు కీలక పాత్రలో నటించింది ఈ బ్యూటీ. గుంటూరు కారంలో మహేష్ సరసనా శ్రీలీల నటిస్తోంది. ఆదికేశవ, ఎక్స్ట్రార్డినరీ మ్యాన్, ఉస్తాద్ భగత్ సింగ్ తదితర చిత్రాల్లోను శ్రీలీల నటించింది. అయితే, శ్రీలీల ఇటీవల భగవంత్ కేసరి దర్శకత్వం వహించిన తెలుగు-భాష యాక్షన్ డ్రామా చిత్రం భగవంత్ కేసరిలో కనిపించింది. షైన్ స్క్రీన్స్ బ్యానర్పై సాహు గారపాటి, హరీష్ పెద్ది సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మించారు. ఇందులో నందమూరి బాలకృష్ణ టైటిల్ రోల్లో శ్రీలీల, అర్జున్ రాంపాల్ (అతని తెలుగు అరంగేట్రంలో) మరియు కాజల్ అగర్వాల్ నటించారు. సౌండ్ట్రాక్ మరియు బ్యాక్గ్రౌండ్ స్కోర్ను థమన్ ఎస్ స్వరపరిచారు. ఈ చిత్రం 2023లో అత్యధిక వసూళ్లు సాధించిన తెలుగు చిత్రాలలో ఒకటిగా నిలిచింది

తదుపరి వైష్ణవ్ తేజ్ సరసన నటించిన యాక్షన్ డ్రామా ఆది కేశవ విడుదలకు సిద్ధమవుతోంది. ఈ చిత్రానికి శ్రీకాంత్ ఎన్ రెడ్డి దర్శకత్వం వహించారు. ఈ సినిమా నవంబర్ 24న థియేటర్లలోకి రానుందని సమాచారం. ఇది కాకుండా, ఆమె నితిన్తో కలిసి వక్కంతం వంశీ చిత్రం ఎక్స్ట్రా ఆర్డినరీమ్యాన్లో నటిస్తోంది. ఈ చిత్రం డిసెంబర్ 8న విడుదల కానుంది. పవన్ ఉస్తాద్ భగత్ సింగ్లోను శ్రీలీల నటించనుంది. ఈ యాక్షన్ డ్రామా చిత్రానికి హరీష్ శంకర్ దర్శకత్వం వహించనున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ నిర్మించే ఈ చిత్రంలో పవన్ కళ్యాణ్ టైటిల్ క్యారెక్టర్గా నటించనున్నారు.

# నయన్ ఎక్కడ తగ్గట్లేదు..!



మొన్నటిదాకా సౌత్ లోనే అదరగొట్టిన నయనతార జవాన్ సినిమాతో బాలీవుడ్ లో కూడా తన సత్తా చాటింది. మొన్నటిదాకా సౌత్ లోనే అదరగొట్టిన నయనతార జవాన్ సినిమాతో బాలీవుడ్ లో కూడా తన సత్తా చాటింది. లేడీ సూపర్ స్టార్ ట్యాగ్ లైన్ కు ఏమాత్రం తీసిపోని విధంగా నయనతార సినిమాలు ఉంటున్నాయి. బాలీవుడ్ లో తొలి సినిమా హిట్ పడగానే అక్కడ నుంచి క్రేజీ ఆఫర్లు వస్తున్నాయి. అయినా కూడా కోలీవుడ్ లోనే ఆమె సినిమాలు చేస్తుందని తెలుస్తుంది. సౌత్ హీరోయిన్స్ లో 10 కోట్ల రెమ్యూనరేషన్ తీసుకునే స్టార్ హీరోయిన్ నయనతార అని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు . పెళ్లై ఇద్దరు పిల్లలు ఉన్నా కూడా నయనతార దూకుడు ఏమాత్రం తగ్గలేదు. కెరీర్ లో వెనక్కి తిరిగి చూసుకోకుండా సినిమాలు చేస్తూ వచ్చిన నయనతార 75 సినిమాల మైల్ స్టోన్ ను రీచ్ అయ్యింది. ప్రస్తుతం ఆమె నటిస్తున్న సినిమా 75వ సినిమా అవ్వడం విశేషం. మాధవన్, సిద్ధార్థ్ లు ఈ సినిమాలో నటిస్తున్నారు. ఈ సినిమాతో పాటుగా అన్నపూరణి అనే మరో సినిమా కూడా సైన్ చేసింది నయనతార. లేటెస్ట్ గా మరో కొత్త సినిమాకు ఓకే చెప్పిందట అమ్మడు. అరుణ్ రాజా కామరాజ్ డైరెక్షన్ లో ఫిమేల్ సెంట్రిక్ సినిమా చేస్తుంది నయనతార. నటుడిగా, సింగర్ గా, గీత రచయితగా పరిచయమైన అరుణ్ రాజా కామరాజ్ డైరెక్టర్ గా ఖన సినిమా చేశారు. ఆ సినిమా హిట్ అవ్వడంతో ఉదయనిధి స్టాలిన్ హీరోగా నెంజిక్కు నీతి సినిమా చేశారు. ఆ తర్వాత లేబుల్ వెబ్ సీరీస్ చేశారు. కార్తితో ఒక సినిమా చేస్తున్నట్టు వార్తలు వచ్చినా ఆ సినిమా ఏమైందో కానీ నయనతార హీరోయిన్ గా ఒక సినిమా చేస్తున్నట్టు తెలుస్తుంది. ఈ సినిమాకు ప్రిన్స్ పిక్చర్స్ బ్యానర్ లో నిర్మిస్తున్నారు. ఈ సినిమా కోసం కూడా నయనతార భారీ రెమ్యునరేషన్ తీసుకుంటున్నట్టు తెలుస్తుంది. నయన్ చేస్తున్న ఈ సినిమాలతో ఆమె ఫ్యాన్స్ ఫుల్ ఖుషిగా ఉన్నారు. 100 సినిమాలు చేసి రికార్డ్ కొట్టాలనే టార్గెట్ పెట్టుకున్న నయనతార ఆ ప్రయత్నంలోనే సినిమాలు చేస్తూ వస్తుంది. ఓ పక్క పిల్లలను చూసుకుంటూనే మరోపక్క సినిమాలకు తన ఫుల్ ఎఫర్ట్స్ పెట్టేస్తుంది నయన్.

PRINTER, PUBLISHER, EDITOR AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, Printed at MEGHA Printers, H.No.11-52, Indira Nagar, Siddipet - 502 103. E-mail: yadaardhavadhieditor@gmail.com
TEL TEL / 2023/ 85376 # 11-52, INDRA NAGAR, PRASHANTH NAGAR, SIDDIPET - 502 103. PUBLISHED FROM: HO # 1-3-183/40/46/29, GANDHI NAGAR, HYDERABAD - 500 080.